

ఫిబ్రవరి 26, బుధవారం
మహాశివరాత్రి

# గురువాణి

డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక

సంపుటి 4 | సంచిక 02

ఫిబ్రవరి - 2025

శ్రీ క్రోధి నామ సంవత్సరం
క్రోధి మాఘము – ఫాల్గుణము

వసంత పంచమి ప్రత్యేకం
**వీణాధారిణి విద్యాదాయిని**

**ప్రశ్నలు - సమాధానములు**
శ్రీ విద్య ఉపాసకులు తమ సంపదని ఎలా వినియోగించుకోవాలి?

**శ్రీవిద్యా మందిరాలు**
తిరుచెందూర్ మురుగన్ ఆలయం, ఆరుపడై వీడు

**శ్రీవిద్యా సాధన**
ధ్యానం, ఆధ్యాత్మిక సాధనంలో శక్తివంతమైన సాధనం (భాగం 2)

**ప్రవచనం**
మహాశివరాత్రి ప్రాముఖ్యత

**శ్రీవిద్యా ప్రత్యేక సాధన**
దీక్ష పొందిన తరువాత సాధకుడు సాధన ఎలా చేయాలి?

**సాధకుల అనుభవాలు**
గురువు దీవెనలతో సమాజానికి ఓ సేవ చేసే వ్యక్తిగా మారగలుగుతున్నాను.




# శ్రీ రాజశ్యామలా దేవి ధ్యాన శ్లోకం

**శ్యామే! సంగీత మాతః! పరశివ నిలయే!ముఖ్య సాచివ్య భారో ద్వాహే!**
**దక్షే! దయాపూరిత నిజహృదయే మామకీం దైన్యవృత్తిం శ్రీమత్సింహాసనేశ్యాం!**
**భవవాన్ పతితాన్ దావదగ్ధాన్నమస్తే!**
**త్రాతుం పీయూష వర్షైః కథయ పరికరం బద్ధవత్యాం వివిక్తే!**

ఆమె జ్ఞానం, సంగీతం, పరిపాలన రూపిణిగా వెలసిన దివ్య స్వరూపం. భక్తుడు ఆమెను సర్వాధిపతిగా, పరమశివుని నివాసంలో వసిస్తూ, బ్రహ్మాండ పరిపాలన బాధ్యతను భరిస్తూ ఉండే అధిపతిగా స్తుతిస్తాడు.ఈ శ్లోకంలో భక్తుడు ఆమె కరుణను వేడుకుంటూ, తన దురవస్థను గ్రహించి అనుగ్రహాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తాడు. భక్తుడు సంపూర్ణ శరణాగతిగా ఆమె పాదాలకు నమస్కరిస్తూ, సంసారాగ్ని తాపత్రయాల నుండి విముక్తి కోసం ప్రార్థిస్తాడు.అంతేకాక, ఆమె దివ్య కరుణామృతాన్ని వర్షించి, భక్తుని రక్షణ కోసం స్వర్గీయ దివ్యశక్తులను పంపించమని ఆర్తిగా ప్రార్థన చేస్తాడు.





శ్రీ గురుభ్యో నమః | శ్రీ మాత్రే నమః ||

# గురువాణి
డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక

## విషయ సూచిక


**గురువాణి**

**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**

సంపుటి 4 | సంచిక 01 | ఫిబ్రవరి - 2025

శ్రీ క్రోధి నామ సంవత్సరం

క్రోధి మాఘము – ఫాల్గుణము

**గురువాణి**

**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**

శ్రీవిద్యా జ్ఞానపీఠం (Srividya Learning Centre)
వారిచే తయారుచేయబడినది.

ఈ పత్రికలోని చిత్రములు అంతర్జాలము (Internet)
నుండి డౌన్ లోడ్ చేయబడినవి.

**గురువాణి**

**డిజిటల్ ఉచిత తెలుగు ఆధ్యాత్మిక మాస పత్రిక**

అందరికీ షేర్ చేయడం,
యూట్యూబ్ ఛానల్ మరియు ఫేస్ బుక్
పేజిలలో చేరడం ద్వారా పీఠం యొక్క
కార్యక్రమాలలో మీరు భాగస్వాములు కావచ్చును.



©



**శ్రీవిద్య లెర్నింగ్ సెంటర్**

(సౌందర్య లహరి యొక్క ఒక విభాగము)

#27&28 Chairman Rajamanikyam Street,
Karthinagar, Near new railway station,
KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.

srimeru999@gmail.com

+91 8088256632
+91 8608747873

www.srimeru.org

Follow on | Subscribe

Subscribe Newsletter


## ఈ సంచికలో...


కవర్ పేజీ చిత్రము 01
శ్రీ సాంబసదాశివ

ధ్యానం 02
శ్రీ రాజశ్యామలా దేవి ధ్యాన శ్లోకం

ప్రవచనం 04
మహాశివరాత్రి ప్రాముఖ్యత

వసంత పంచమి ప్రత్యేకం 09
వీణాధారిణి-విద్యాదాయిని

ఖడ్గమాల 13
19 వ భాగం - (నిత్యా దేవతలు)

శ్రీ విద్యా జ్ఞానపీఠము సమాచారం 17

శ్రీ విద్యా సాధన 20
ధ్యానం, ఆధ్యాత్మిక సాధనంలో
శక్తివంతమైన సాధనం (భాగం 2)
రచన: డా. గౌతం రాజు

శ్రీ విద్య ప్రత్యేక సాధనలో 23
దీక్ష పొందిన తరువాత సాధకుడు
సాధన ఎలా చేయాలి?

శ్రీవిద్యా మందిరములు 25
తిరుచెందూర్ మురుగన్
ఆలయం, ఆరుపడై వీడు

ప్రశ్నలు – సమాధానములు 31
శ్రీ విద్య ఉపాసకులు తమ సంపదని
ఎలా వినియోగించుకోవాలి?

సాధకుల అనుభవాలు 34
గురువు దీవెనలతో సమాజానికి ఓ సేవ
చేసే వ్యక్తిగా మారగలుగుతున్నాను.
లక్ష్మీ వెంకట్రామన్

బాలల విభాగము - బీద బ్రాహ్మణుడు 36
మరియు బంగారు మామిడిపండ్లు
సంకలనం: శ్రీమతి ఇంద్రాణి యశోద కొంపెల్ల

పీఠంలో జరిగే నిత్య పూజా కార్యక్రమాలు 39
శ్రీవిద్య సాధనా తరగతులు 40
నెలలో వచ్చే పండుగలు 41

చిత్ర మాలిక 42

చివరి పేజీ చిత్రము 47
ఆణిముత్యాలు

**శ్రీ మాత్రే నమః !**

**పండగ వచ్చిందంటే ఉత్సాహము. భగవంతుణ్ణీ మరొక్కసారి తలుచుకోవాలి అన్నటువంటి ఒక వివేకం మనకు కలుగుతుంది. మరీ బాగా ఆధ్యాత్మిక చింతనలో పడ్డ వాళ్ళకి ఈ పండగలు అని సెపరేట్ గా వాళ్ళు చూడరు. ఏ రోజు భగవంతున్ని తలుచుకుంటే ఆ రోజే పండగ జీవితంలో నిజానికి చెప్పాలంటే "యత్ స్మరే పుండరీకాక్షం సబాహ్య అభ్యంతర సుచిహి" అన్నారు. భగవన్ నామం ఎప్పుడైతే చెప్పబడుతుందో అప్పుడంతా పండగ కిందే మనకు లెఖ్ఖ.**

ఈ ప్రపంచంలో గొప్ప మాయని అమ్మవారు సృష్టించి పెట్టింది ఈ మాయలో పడ్డ వాళ్ళకి వెలుతురుతో నిండినటువంటి ప్రపంచం కనబడుతుంది. ఒకవేళ కళ్ళు తెరిచి ఆకాశంకేసి చూసినా కూడా అక్కడతారలు, ఉల్కలు, చంద్రుడు, సూర్యుడు వీటి మీదే దృష్టి వెళుతుంది. కానీ వాటిని అన్నిటిని కలిపి కట్టిపడేసేఒక చీకటి ఉంది. ఆ చీకటి మీద దృష్టిపోదు. అలాగే ప్రాపంచికంగా దృష్టి పెట్టుకున్న వాళ్ళకి ఈ వస్తువులు వ్యక్తులు పరిసరాలు ఇవే కనబడుతుంటాయి కానీ వీళ్ళందరినీ కట్టిపడేసేటువంటి మహదేవుడు కనబడదు ఈచీకటే జ్ఞానము.



# మహాశివరాత్రి ప్రాముఖ్యత

ఈ చీకటే కృష్ణుడు అనుకోండి శివుడు అనుకోండి. గొప్ప చీకటి మహాశివరాత్రి సాధారణంగా అంతా కూడా వినాయక చవితి ,సరస్వతి పూజ చక్కగా పగలు చేసుకుంటాం కానీ శివరాత్రి మాత్రం రాత్రి చేసుకుంటాము .

రెండు పండగలు ఉన్నాయి మనకి వైకుంఠ ఏకాదశి శివరాత్రి ఒకటి విష్ణు పరంగా స్థితికర్త ఆయన కాబట్టి. ఇంకొకటి శివపరంగా లయకర్త శివుడు కాబట్టి. అంటే విష్ణువు శివుడు రెండు శివాయ విష్ణు రూపాయ, శివ రూపాయ విష్ణవే, శివస్య హృదయం విష్ణుహు, విష్ణోశ్చ హృదయం శివః యధా శివమయో విష్ణుహు, రేవం విష్ణుమయ శివః. యధ అంతరం నపశ్యామి తథామే స్వస్తిరాయుషి అంటుంది మంత్రం. అంటే శివరాత్రి నాడు విష్ణువు యొక్క ఆలయానికి వెళ్ళకూడదు నారాయణుడు పేరే తలవకూడదు అనుకున్న వాళ్ళకి ఇది ఒక ఆలోచించాల్సిన విషయం.

ఈ రెండు పండగల్లోనూ ఎలా బతకాలో నేర్పించే జ్ఞానం విష్ణువు అయితే ఇక్కడ బతుకుతూ మన యొక్క ఉనికి మూలం మూల ప్రకృతి. అవ్యక్తమైనటువంటి ఆ మూల ప్రకృతిలో ఎలా లయం అవ్వాలో దానికి దోహద పడేవాడు శివుడు. శివుడు లయకర్త అంటారు. లయం అంటే నాశనం కాదు. భోళాశంకరుడు నాశనం చేసేవాడు కాదు కోరికల్ని తీర్చనైనా తీరుస్తాడు లేదా కోరిక లేకుండానే చేస్తాడు. ఈ రెండిట్లో ఏది ఒక్కటి వచ్చినా సరే జీవితం ప్రతిరోజు పండగే. బతుకంతా పండగ అంటారు చూడండిఅలాగ.

ఇక పోతే వైకుంఠ ఏకాదశి నాడు, శివరాత్రి నాడు జాగరణ ఉపవాసము రెండూ వస్తాయి రెండిటికీ ఏకాదశి అన్న పదం ఉంది చూసారా ఎందుకంటే అది ఏకాదశి శివుడి శివరాత్రి నాడు కూడా ఏకాదశి రుద్రాభిషేకం అని చేస్తాం. రోదసీతి రుద్రః అంటారు శివుడు అంటే ఐదు జ్ఞానేంద్రియములు ఐదు కర్మేంద్రియములు మనస్సు వీటి నుండి మన ప్రాణాలు మనకు తెలియకుండా లాగేసి నువ్వు ఎంత కాపాడుకున్నా సరే నీకు తెలియకుండా నీకు ముఖ్యమైన ప్రాణాన్ని లాగేసేవాడు శివుడు. తస్కరాణం పతయే నమో నమో వంచతే

పరివంచతే స్థాయునాం పతయే నమో నమః అంటారు .నీకు తెలియకుండా నీ మనసుని లాగేసేవాడు కృష్ణుడు ఇద్దరు దొంగలే అవునా కాదా .అందుచేత ఈ ఏకాదశం మీద నేను జాగరణతో ఉండాలి .

ఏమిటి ఆ ఏకాదశం? ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు కర్మేంద్రియములు ,మనస్సు . వీటిని ఎప్పుడూ గమనిస్తూ ఉండాలి. కానీ మనం ఏం చేస్తున్నాం పండగ అనేటప్పటికి బయటికి వెళ్ళిపోయి నాకు అది కావాలి ఇది కావాలి అని ప్రాపంచిక కోరికలతో సతమతం అవుతూ ఉన్నాం అటువంటివాళ్ళకి ఈ శివరాత్రి మహా జ్ఞానోదయం. ఎందుకంటే శివుడు అభిషేక ప్రియుడు అన్నారు. అభిషేకం అంటే ఏమిటి తర్పణం అన్నా అభిషేకం అన్నా ఇదంతా కూడా నా ఆనందాన్ని నేనువెలిబుచ్చడం .



శివరాత్రి నాడు పంచామృతాలతో అభిషేకం చేస్తాం. ఏకాదశ అంటే 11 సార్లు రుద్రంచదువుతాం. మహాన్యాసం చేస్తాం అక్కడ చేసేదిఏమిటి? దశాంగ రౌద్రీకరణం శోడశాంగరౌద్రీకరణం. ఎక్కడ చేస్తున్నాం? శివుడుఎక్కడో కైలాసంలో కూర్చున్నాడనా ప్రార్థిస్తున్నాం? అక్కడ కూర్చున్నటువంటి శివుణ్ణి మన శరీరంలో ఆవాహన చేసుకుంటాం తన్మే మనశ్శివసంకల్పమస్తు అంటాం. ఎక్కడున్నాడు శివుడు? మన లో, ప్రతి వారిలో ఉన్నాడు అనితెలుసుకోవడానికి కలిగే జ్ఞానమును చీకటి అనే పదార్థం ద్వారా ఇచ్చేవాడు శివుడు.అందుకే ఇది మహాశివరాత్రి ఎందుకంటే మహదేవుడి యొక్క రాత్రి కాబట్టి మహాశివరాత్రి .

ఈరోజు ఒక్క రోజైనా సరే జీవుడు జ్ఞానంతో కూడి నేను బయట ప్రపంచంలో అలా చూస్తూ ఉండడం కాదు బయట ప్రపంచాన్నివిశ్లేషణ చేస్తూ కూర్చోవడం కాదు. "అంతర్ముఖ సమారాధ్యా బహిర్ముఖ సుదుర్లభా" అని లలితమ్మవారు చెప్పారు . ఎప్పుడూ ప్రపంచాన్నిఉన్నది ఉన్నట్టు ఒప్పుకో నిన్ను నువ్వుఎప్పుడు విశ్లేషణచేసుకో ఈ గొప్ప జ్ఞానాన్ని కలిగించేదే శివరాత్రి.

ఈ ఒక్కరోజైనా ఎందుకంటే ఆ రోజు జాగరణ చేయమంటారు అంటే ఆ రోజు శివుణ్ణి ప్రార్థిస్తూ నాయనా నా 72 వేల నాడుల్లోనూ అణువు అణువున నువ్వు ఉండి నువ్వు ఉన్నావు అన్న విషయాన్ని నాకు తెలిపి ధర్మబద్ధంగా నేను ఎలానడుచుకోవాలో చెప్పు అని వేడుకోవాలి .

శివరాత్రి నాడు మనమందరం కూడా రుద్రం చదవండి! నమకం చదవండి! చమకం చదవండి! చమకం అంతా కోరికలు కదా శంచమే మయశ్చమే కామంచమే అని ఉంటుంది. అది కావాలి ఇది కావాలి అని ఇందులో తప్పు లేదు కానీ ఎటువంటి శివుణ్ణి నువ్వువేడుకుంటున్నావు? తామ్రాయ చారుణాయచ. సూర్యుడి కాంతితోఉన్నటువంటి శివుణ్ణి నీవు వేడుకుంటున్నావు. ఏమని? అటువంటి కాంతి నాలో కూడా ప్రసరింపచేయి. ఈ కాంతితో ఈ చీకటి అనే అజ్ఞానాన్ని తొలగించుకొని నేను జ్ఞానంతో వెలుగుతాను అని చెప్పిఆ శివుణ్ణి ప్రార్థిస్తున్నావు. ఎక్కడాకూడా బహిర్ముఖంగా కోరిక ఉండదు అందుకే చాలామంది అన్నారు.



ఆ స్మశానంలో బూడిద పూసుకుని ఉన్నవాడిని నువ్వేమి అడుగుతావు తల్లి అని. బూడిద కాదు అది అంతా అనుభవించాక మిగిలిన జ్ఞానమే ఆ బూడిద. అది ఎక్కడ పెట్టుకుంటారు? ఆజ్ఞా చక్రంలో. వర్తమానంలో నేను ఉండడానికి దోహద పడే జ్ఞానమే శివుడు .అదే విభూది రూపంగా వస్తుంది.

అందుచేత మహాన్యాసం చేసుకుని ఆ శివుణ్ణి ఆవాహన చేసుకుని అభిషేకం చేయాలి. ఎలా అంటే ఇంత గొప్పజీవితం ఇచ్చావు నాయనా. ఎంతమందికి శివరాత్రినాడు కనీసం ఓం నమఃశివాయ అని చెప్పుకునేటువంటి ఆలోచన వస్తుంది నాకు కలిగించావు చూడూ చాలా ఆనందంగా ఉంది. ఆ ఆనందాన్ని పాలతో శివలింగం పూర్తిగా పడేటట్టు చేస్తాము.

ఇక్కడ లింగానికి ఎందుకు చేస్తున్నాం? అసలు శివలింగం యొక్క గొప్పతనం ఏమిటి? లింగము అంటే నువ్వు ఏమిటోనిర్ధారించేది. స్త్రీ లింగము పుల్లింగము. లింగము అంటే నిర్ధారణ చేసేది కానీ ఆ లింగరూపంలో ఉన్నటువంటి శివుణ్ణి నేనుప్రార్థిస్తూ నాయనా నేను ఫలానా అనేటువంటి లింగమును నాకు పోగొట్టేయ్ నా ఐడెంటిటీని పోగొట్టు నాకు ఒక రూపము లేదు నాకు ఒకనామము లేదు నాకు ఒక జాతి లేదు నాకు ఒకకులము లేదు మతము లేదు వీటన్నిటికీ అతీతంగాఉన్నటువంటి ఒక కరుణని నాలో పెంచు. శ్రమని పెంచు. జ్ఞానాన్ని పెంచు. ఇధ్మశ్చ మే బర్హిశ్చ మే వేదిశ్చ మే. నాకు హోమంచేయడానికి ఇధ్మములు ఇయ్యి అంటాము. ఏంటి కోరుకుంటున్నాము? అక్కడ నాకు ఉద్యోగం ఇవ్వమని కోరుకున్నారా? అపార్ట్మెంట్లు ఇవ్వమని కోరుకున్నారా? ఏమీ లేదు "పంచ యజ్ఞ ప్రియ పంచ ప్రేత మంచాదిశాయిని" అంటుంది అమ్మవారు నా యొక్క పంచ ఇంద్రియాల్ని సమిధలుగా మార్చి చేసే గొప్పయజ్ఞాన్ని చేసే జ్ఞానాన్ని నాకు ఇయ్యితండ్రి అని శివరాత్రి నాడు ఎవరైతేకోరుకుంటారో వారికి జీవితంలో ఆనందానికి ఢోకా ఉండదు అని చెప్పగలరు.

శివరాత్రి నాడు నా చిన్నప్పుడు ఒక టికెట్ కి రెండు సినిమాలు చూపించేవారు. 10 గంటలకు టికెట్ కొనుక్కుంటారు నాలుగు గంటలకు వదిలేస్తారు శివరాత్రి జాగరణ అంటే అదా? పేకాట ఆడే వాళ్ళు కొంతమంది, కళ్ళ మీద నిద్ర వచ్చేస్తున్నా ఎలాగో టీలు తాగి కాఫీలు తాగి చేస్తారు కొంతమంది. ఈ బహిర్జాగరణ మాత్రముకాదు.

దయచేసి అందరూ కూడా ఈ ఒక్క రోజైనా సరే నేను ఎవరిని? అసలు ఎందుకోసం వచ్చాను? నాకు ఒక 70 ఏళ్ళు అయ్యాయి . ఇప్పుడు ఈ 70 ఏళ్ళలో నేను పడ్డ తాపత్రయం ఏమిటి? దాని వల్లనేను సంపాదించుకున్నది ఏమిటి? దీనివల్ల ఏమైనా కొంచెం తరువాతి జన్మ అంటూ ఉంటే దానికి ఏమైనా ఉపయోగపడిందా? నా ఉనికి వల్ల మిగతా వాళ్ళకి ఏమైనా ఉపయోగపడిందా ? కనీసం చెట్టు చేమ ప్రకృతికి ఏమైనాఉపయోగపడిందా? ఎవ్వడికి ఉపయోగపడకపోతే కనీసంఈ శివరాత్రి నాడైనా నేను ఒక వాగ్దానం చేసుకోవాలి.

ఇక నుండి నేను చేసే ప్రతి ఒక్కపని కూడా నాకు ప్రపంచానికి ఉపయోగపడేటట్టు ఉండాలి. సతరతి తరతి అనుకుని చేసుకుని నాకు ఇచ్చినటువంటి గొప్పజీవితానికి సంతోషంగా కృతజ్ఞతా పూర్వకంగా పాలు, సంతానాన్ని నిత్యం ఆనందం గా ఉంచేందుకు పెరుగు, నాలో ఉన్న అహంకారాన్ని తొలగించు తండ్రి నాకు లేదు లేదని నేను అనను ఎక్కడో కరుడుకట్టిన అహంకారం ఉంది దాన్ని కూడా తొలగించేయ్ నేను ఫలానా అనే ఐడెంటిటీని తొలగించేయ్ నాకు నీతో లయమై ఎప్పుడూ ఉండే భావనను కలిగించు దానికోసం నేతితో అభిషేకం చేస్తున్నాను. తేనె పోస్తూ ఇలా అనుకోవాలి నాకు ద్రోహం చేసిన వారిని నేను తేడా చూడకుండా నేను ప్రేమించగలిగే గుణాన్నినాకు ఇవ్వు తండ్రీ! అని.



ఎందుకంటే ఇందాక చెప్పాం కదా వంచతే పరివంచతే స్థాయునాం పతయే అని మోసమే లేదు నేను ఎవడినైనా మోసగిస్తే ఆ మోసాన్ని నాకు అమ్మవారు ఈ రూపంలో నాకుమళ్ళీ నా దగ్గరికి వచ్చి ఆ మోసాన్నిచూపించి తన డబ్బు తను లాక్కెళ్ళిపోతుంది కానీ ఎవడూ ఎవడిని మోసం చేయడు ఇది సత్యం. ఆ సత్యాన్ని తెలుసుకున్న వాడు ప్రపంచాన్నిఅంతా ప్రేమిస్తూ ఉంటాడు. ఆఖరికి శరీరం మీద వాలిన దోమను కూడా ప్రేమిస్తాడు. ఏమో నా లో నా అక్కో చెల్లో నన్ను పలకరించడానికి వచ్చింది అని అనుకోవాలి . నేను అంత ప్రేమను పెంచుకోవడం కోసం నాకు అటువంటి మనసునిఇయ్యి అని శివుడిని వేడుకుంటూ ఉండాలి . తేనెపోస్తూ మధువాతా రుతాయతే, మధు వక్ష్యామి మధువదిష్యా మి అని రుద్రంలో చెప్పుకుంటారు. అలాగా నాకు చక్కటి తీయటి మాటలు మాట్లాడే అదృష్టాన్ని నాకు ఇయ్యి ఆ ప్రపంచంలో ఆనందాన్ని నేను చూసే భాగ్యాన్ని నాకు ఇవ్వు అని అనుకోవాలి . తర్వాత పంచదార వేస్తాం శివుడి కంఠ స్థానాన్ని వూహిస్తూ ఎప్పుడు కూడా అంతా మంచే జరుగుతుంది .అంతా బాగానే ఉంది. అనుకునే వాక్ శుద్ధి నాకు అనుగ్రహించు అనుకోవాలి అటువంటి వాక్శుద్ధి ఇచ్చేవాడు కూడా శివుడే. చివరగా కొబ్బరి నీళ్లు ఫలరసాలు పోస్తూ నాయనా బ్రహ్మాండంగా జీవించాం మోక్షాన్ని అనుగ్రహించు అని వేడుకోవాలి.

అంటే మోహమును క్షయ మొనరించి ముక్తిని ప్రసాదించు నాకు ఇంకో జన్మ ఇయ్యి నేనుఎవడిని కాదనడానికి? నువ్వు జన్మ ఇస్తే ఇచ్చేయ్ కానీ ఏ జన్మఇచ్చినా సరే ఇటువంటి శివ భక్తుడిగానో విష్ణు భక్తుడిగానో అమ్మ భక్తురాలిగానో అమ్మ

భక్తుడుగానో ఉండే జన్మని ప్రసాదించు ఇంకఏదీ కోరుకోను. ఇది మోక్షం ఎందుకు అంటే ఆవిష్ణుమూర్తికే తప్పలేదు పది సార్లు మళ్ళీమళ్ళీ ఎత్తారు మనం ఎంత మాత్రం చెప్పండి ? తరువాత శివరాత్రి నాడు మనం జాగరణ చేయాలి. ఆ ఒక్క ఒకరోజు కళ్ళుమూసుకుని నాదం మీద దృష్టి నిలపాలి ఏ నాదము? బయట ఉన్నటువంటి నాదము కాదు. ఓం నమఃశివాయ! అంటే మాకు గురువుగారు అమృతానంద సరస్వతి వారు ఒక మంత్రం ఇచ్చారు ఓం హ్రీం హౌం నమఃశివాయ! ఈ మంత్రంచెప్పుకోమన్నారు .

ఓం కారం అన్నది ఆజ్ఞాచక్రంలో మూడో కన్ను దగ్గర దృష్టి పెట్టమన్నారు . ఇది ప్రణవం!

హ్రీం మాయా స్వరూపం. అమ్మవారు! ఎడమకన్ను దగ్గర దృష్టి పెట్టమన్నారు.



హౌం జ్ఞాన స్వరూపం శివుడు. వీరితో కూడినదే నమఃశివాయ.

అంటే దాంతో ఉన్నటువంటి శివ స్వరూపానికి నేను నమస్కరిస్తున్నాను. ఎక్కడున్నాడు ఆ శివుడు? అక్కడ ఇక్కడ రెండు చోట్ల ఉన్నాడు. అటువంటి గొప్పజపం కళ్ళు తెరుచుకుని చేసినా కళ్ళుమూసుకుని చేసినా ఆ జపం చేసి రుద్రాభిషేకం చేసుకుని ఆలయ సందర్శనచేసుకునే వారు చేసుకుంటారు.

ఇకపోతే ఇంకొకటి ఉంది ఉపవాసము. ఇక్కడ కూడా కొంతమంది నాతోవిభేదించొచ్చు. మనకివీలుంటే ఉపవాసం మనం చేయాలి. అటు ఆరోగ్యానికి మంచిది సైన్స్ పరంగా కూడా ఉపవాసంచేయమంటారు. కానీ అన్నం భిన్నం అయితే పర్వాలేదు అని ఉప్పుడు పిండి వండుకోవడం, లేదా పొద్దున్న నుండి రాత్రి దాకా ఇంకా సాయంకాలం తినేయొచ్చు లేండి అభిషేకం చేసి తినేస్తాను ఎంతసేపు వంటింటి చుట్టూరా తిరిగే ఈ మనస్సు మనకు అక్కర్లేదు అంతగా ఉండలేకపోతే కాస్త ఎంతో తినేసి కూర్చోండి .ఏమీ తప్పులేదు. నిజానికి ఉపవాసం అంటే ఏ భగవత్ శక్తి అయితే నన్ను నడిపిస్తుందో ఆ శక్తికి దగ్గరగా ఉండడమే ఉపవాసం.

శివరాత్రినాడు శివ శివ అంటూ చలి వెళ్ళిపోతుంది అంటారు చలికాలం వెళ్ళిపోతుంది వెళ్ళిపోయి వసంత కాలం వస్తుంది. అంటే ఏమిటి? వసంత కాలంలో మనకి కొత్త కొత్తమామిడి చిగుళ్ళు వేప చిగుళ్ళు కోయిలు అంతకొత్తదిగా ఉంటుంది ఇంక మీదట ఇంక మీద అయినాసరే వెళ్ళిపోయిన చలికాలం గురించి ఆలోచించొద్దు. చలికాలంలో ఏం చేస్తాం? దుప్పటికప్పుకొని బద్ధకంగా పడుకునే వాళ్ళమే కదా .పోగొట్టుకుందాం ఆ బద్ధకాన్ని అంతాపోగొట్టుకుందాం. వసంతం వస్తుంది దీనితర్వాత శివరాత్రి తర్వాత కొత్త జీవితాన్నిమనం ప్రారంభించాలి. అటువంటి నిర్ణయంతీసుకోవాల్సిన రోజు కూడా ఈ శివరాత్రే .



శివరాత్రినాడు మనం చేయగలిగింది దానాలు ఇచ్చుకోవచ్చు. ఆ భగవంతుడి పేరు చెప్పి తిరువన్నామలై లో ఈరోజే అసలు పర్వతంగా ఆయన శివుడు స్తంభించిపోయారు అనికూడా చెప్తూ ఉంటుంది. అంతా ఆయనే అయినప్పుడు ఈ పర్వతము మాత్రమే శివుడు అనుకోవడం కూడా ఒక లిమిటేషన్. కానీ ఏదో ఒక రూపం ఉండాలి మనకి కొలుచుకోవడానికి. లేకపోతే అన్నిటి మీదదృష్టి పెట్టలేం. అలాగా చూస్తే తిరువన్నామలైలో గిరివలయం చేస్తారు ఈశివరాత్రి నాడు కూడా లక్షల మంది వస్తారు. ఆచేస్తూ ఉన్నప్పుడు సాక్షాత్తు శివుడే ఆయొక్క పర్వత రూపంలో ఉన్నాడు అనుకుని ఆశివుడికి ఇందాక చెప్పిన ఓం హ్రీం హౌం నమః శివాయ మంత్రాన్ని జపం చేస్తూ ప్రదక్షిణచేసుకోవచ్చు. ఆ గిరివలయం అక్కడ చేయడానికి మనకి ఆస్కారం ఉందో లేదో మన దేహమనే

గిరివలయం మాత్రం తప్పనిసరిగా శివరాత్రి నాడు చేసి తీరాలి . ఏమంత్రం తో? ఓం హ్రీం హౌం నమఃశివాయ.

శివుణ్ణి భోళాశంకరుడు అంటారు. అందుకే పురాణాల్లో ఎవ్వడు అయినాసరే ఇలా వచ్చేసి వరాలు ఇచ్చేస్తూ ఉంటారు. తర్వాత అవస్థలు పడుతూ ఉంటారు అని మనం వింటూఉంటాం. ఒక్క చిన్న నీటి చుక్కకి తృప్తి పడేవాడు అంటే "నిత్య తృప్త. బిందుతర్పణ సంతుష్ట" అన్నట్లు అక్కడ శివుడేమో నిత్య తృప్తాన్ని నేర్పుతున్నాడు విష్ణుమూర్తి ఏమో అలంకార ప్రియ అంటే దండలు వేసేయమని కాదు మంచి క్యారెక్టర్  నేర్పేవాడు విష్ణువు. ఇదంతా కూడా మహాదేవుడి యొక్క అంశాలే .

ఆశివరాత్రి నాడు ఒక నీటి చుక్క అయినా సరేశివలింగం మీద పోయాలి. అడవిలోనో ఎక్కడో ఉన్నారు అనుకోండి అక్కడ ఒక రాయిఉంటే ఆ రాయిని నమఃశివాయ అని అది ఇంట్లోకి రా నాయనా అని చెప్పి ఆవాహన చేసి ఒక గ్లాసు నీళ్లు పోస్తే కూడా సంతోషించేవాడే భోళాశంకరుడు,

అటువంటి భోళాశంకరుడుని
అందరూ ఈ శివరాత్రి నాడు తప్పకుండా స్మరించి
ఆ రూపంలో ఉన్నటువంటి జ్ఞానమును మనం గ్రహించి
ఇంతవరకు నడిపిన జీవితం ఏమిటి ?
నేను ఇంకామార్పు చెంది ఇంకొంత ఉన్నతంగా ఎలా జీవించొచ్చు !
అని అందరూ మననం చేసుకుని శివరాత్రి యొక్క ఫలితాన్ని అందరూ పొందాలని ఆశిస్తూ...

**శ్రీ మాత్రే నమః**



## వసంత పంచమి ప్రత్యేకం



**సరస్వతి నమస్తుభ్యం వరదే కామరూపిణి ।**
**విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతు మే సదా ॥**



# వీణాధారిణి విద్యాదాయిని



శ్రీవిద్య సాధనలో సరస్వతీ దేవి అనుగ్రహం లేకుండా "మంత్రసిద్ధి, వాక్పటుత్వం, తత్వజ్ఞానం, బ్రహ్మానుభూతి సాధ్యమవు" కాబట్టి, ఉపాసకులు సరస్వతీ ఉపాసన ద్వారా శ్రీవిద్య సిద్ధిని, బ్రహ్మ జ్ఞానాన్ని, గురుకృపను పొందవచ్చు.

శ్రీమాత్రే నమః

**వసంత పంచమి** మాఘ మాసంలో శుక్ల పక్ష పంచమి తిథి నాడు వస్తుంది . ఇది హిందువులకి ముఖ్యంగా శ్రీవిద్య ఉపాసన కి చాలా ముఖ్యమైన రోజు. ఈ రోజు సరస్వతీ దేవిని పూజించే ప్రత్యేకమైన రోజు. చలికాలం పోయి వసంత కాలం వచ్చిన సమయంలో ఈ పండుగ వస్తుంది. వసంత ఋతువు ప్రారంభమవుతున్న సూచనగా ఈ పర్వాన్ని జరుపుకుంటారు.

ముఖ్యంగా పంచమి నాడు పంచదశీ మంత్రశాస్త్ర ప్రకారం హ్రీంకారం తో కూడిన శివశక్తుల సంయోగ శక్తి ప్రబలంగా ఉంటుంది. అందుచేత ఈరోజు ప్రారంభింపబడిన ఏ పనికైనా ప్రకృతి శక్తుల సహకారం అపరిమితం గా ఉండడంచేత ఆపనులలో విజయం కలుగుతుంది. ముఖ్యంగా వాక్శుద్ధి, వాక్సిద్ధి కలిగించే "ఐం వద వద వాగ్వాదినీ స్వాహా" అనే వాగ్దేవత మంత్రం ఈరోజు జపిస్తే అద్భుతమైన ఫలితాలు కలుగుతాయి .వసంత పంచమి లోని మరికొన్ని విశిష్టతను

1) ఈ రోజున విద్య, కళలు, సంగీతం, మరియు జ్ఞానం కోసం సరస్వతీ దేవిని ఆరాధించడం విశేష ఫలప్రదం.

2) వసంత ఋతువులో ప్రకృతి పసుపు రంగులో మెరిసిపోతుంది. అందుకే ఈ రోజు పసుపు రంగు వస్త్రాలు ధరించడం ప్రత్యేకంగా ఉంటుంది.

3)కొన్ని ప్రాంతాలలో, ముఖ్యంగా శ్రీ విద్య ఉపాసకులలో, కామ దేవుని పూజ కూడా నిర్వహిస్తారు.

శ్రీవిద్య సాధకులకు ఈ రోజు ఎంతో ప్రత్యేకమైనది. ఇది త్రిపుర సుందరి అమ్మవారి దివ్య అనుగ్రహాన్ని పొందే పవిత్ర ఘడియగా భావిస్తారు. శ్రీవిద్య సాధకులకు సరస్వతీ అనుగ్రహం తప్పనిసరి. అమ్మవారి పరాశక్తి స్వరూపంలో జ్ఞానానికి, వాక్పటుత్వానికి అధిష్ఠాన దేవత సరస్వతీ. శ్రీ విద్య మంత్రాలను, ముఖ్యంగా బాలా, పంచదశి, షోడశి మంత్రాలను ఈ రోజు ప్రారంభించేందుకు అనుకూలంగా ఉంటుంది.

అంతే కాదు శ్రీ విద్య ఉపాసకులకు గురు అనుగ్రహం ఎంతో కీలకం. వసంత పంచమి రోజున గురువుని పూజించి అనుగ్రహం పొందడం విశేష ఫలితాన్నిస్తుంది.

**వసంత పంచమి రోజు చేయాల్సిన విశేష పూజలు**

**1. సరస్వతీ దేవి పూజ –**

* పసుపు, తెల్లటి వస్త్రాలు, తులసి పత్రాలు, అక్షింతలు సమర్పించి పూజ చేయాలి.
* సరస్వతీ అష్టోత్తర శతనామావళి, సరస్వతీ స్తోత్రం పారాయణ చేయాలి.
* విద్యార్థులు తమ పుస్తకాలను అమ్మవారి ముందు ఉంచి ఆశీర్వాదం పొందాలి.
* అమ్మవారికి అర్పించడానికి స్వీట్లు, తీపి వంటకాలు సిద్ధం చేసి, నైవేద్యంగా సమర్పించాలి
* అక్షరాభ్యాసం చేసే చిన్న పిల్లలకు ఈ రోజు అక్షరాలు రాయించి విద్యారంభం చేయడం శుభప్రదం

**2. త్రిపుర సుందరి దేవి పూజ –**

* శ్రీచక్ర పూజ చేసి, త్రిపుర సుందరి అష్టకం, శ్రీ విద్యా పూజలతో అమ్మవారిని ప్రసన్నం చేసుకోవచ్చు. పంచదశాక్షరి, షోడశాక్షరి దీక్ష వున్నవాళ్ళు మంత్ర జపం చేయడం శ్రేయస్కరం.

**3. గురు పూజ –**

* శ్రీ గురు పాదుకా పూజ చేయడం ఎంతో శ్రేయోమార్గం.
* శ్రీ గురు స్తోత్రం, శ్రీ గురు గీతా పారాయణ చేయడం ఉత్తమం.

**4. కామ దేవుని పూజ –**

* ఈ రోజు ప్రేమ, సంకల్ప శక్తి, జీవితంలో సౌభాగ్యం కలిగేలా కోరుకునే రోజు కూడా.
* శ్రీ విద్యలో కామేశ్వరి, కామేశ్వర రూపాలైన అమ్మవారిని పూజించడం విశేష ఫలితాన్ని ఇస్తుంది.

**వసంత పంచమి ఆచరణ వల్ల లభించే ప్రయోజనాలు**

1. జ్ఞానోదయము – విద్యార్థులు చదువులో మంచి ఫలితాలు పొందుతారు.
2. మంత్ర సిద్ధి – శ్రీ విద్య సాధకులకు మంత్ర జపం ఈ రోజు ప్రత్యేకంగా ఫలిస్తుంది.
3. వాక్పటుత్వం – మాట్లాడే శక్తి పెరిగి, అభిప్రాయాలను స్పష్టంగా చెప్పగల శక్తి పెరుగుతుంది.
4. గురు కృప – శ్రీ విద్యలో గురు అనుగ్రహం అత్యంత ముఖ్యమైనది. ఈ రోజున చేయబడే గురుపూజా ఎంతో శక్తివంతమైంది.
5. కార్మిక, కళాశక్తి అభివృద్ధి – ఈ రోజున కళారూపాలలో, సంగీతంలో, రచనల్లో కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి.

వసంత పంచమి అనేక పురాణాల్లో, ఇతిహాసాలలో, మరియు తంత్ర గ్రంథాలలో ప్రస్తావించబడింది. ఈ పర్వదినానికి సంబంధించి కొన్ని ముఖ్యమైన ఇతిహాసాలు క్రింద ఇవ్వబడ్డాయి.

*బ్రహ్మ పురాణం ప్రకారం, బ్రహ్మదేవుడు సృష్టిని ఆవిష్కరించినపుడు, అది అశబ్దంగా, ఉద్దేశ్యం లేని స్థితిలో ఉండేది.

*అప్పుడు బ్రహ్మ, పరబ్రహ్మని ఆదేశానుసారం, తన కమండలులో నుండి జలాన్ని చల్లి, ఓ శక్తిని సృష్టించాలనుకున్నాడు.

* ఆ సమయంలో సరస్వతీ దేవి అవతరించింది.



* ఆమె జన్మించిన వెంటనే వీణను వాయించి, జగత్తుకు శబ్దాన్ని, సంగీతాన్ని, మరియు విద్యను ప్రసాదించింది.

* ఈ సంఘటన వసంత పంచమి రోజున జరిగినదని పురాణాలు చెబుతున్నాయి.

* శ్రీరాముడు జనక మహారాజు రాజ్యంలో ప్రవేశించేటప్పుడు వసంత ఋతువు ప్రస్ఫుటంగా ఉంది.

* ఈ ఋతువులోనే సీతా స్వయంవరం జరిగినట్లు కొన్ని ప్రాచీన గ్రంథాలు చెబుతున్నాయి.

* మహాభారతంలో, వసంత పంచమి రోజున ద్రౌపది దేవిని ఆరాధించి సరస్వతీ అనుగ్రహాన్ని పొందినట్లు కొన్ని ప్రాచీన వ్యాఖ్యానాలు ఉన్నాయి.

* ఆమెకు సరస్వతీ కృప ఉండడం వల్లే ఆమె పాండవులకు ధర్మాన్ని బోధించగలిగింది.

* మహాభారతంలో శుక్ల పక్ష పంచమి తిథిని విద్యారంభానికి ముఖ్యమైన దినంగా సూచించారు.

* ప్రత్యేకంగా, ఈ రోజున గురు-శిష్య సంబంధాన్ని ప్రాముఖ్యతనిచ్చే శ్లోకాలు కూడా ఉన్నాయి.

* కురుక్షేత్ర యుద్ధానికి ముందు శ్రీకృష్ణుడు అర్జునుడికి గీతోపదేశం చేసిన సందర్భంలో, అర్జునుని జ్ఞానం చైతన్యానికి ఈ రోజు కూడా ప్రేరణ కలిగించిందని పురాణాలు చెబుతున్నాయి.

* శ్రీ తంత్ర సిద్ధాంతం ప్రకారం, వసంత పంచమి రోజున శ్రీవిద్య ఉపాసకులు త్రిపుర సుందరి అమ్మవారిని సరస్వతీ రూపంగా పూజిస్తారు.

* కామేశ్వరి - కామేశ్వర తత్త్వం — వసంత ఋతువు మదనోద్యానం (ప్రేమ, సౌందర్యం, జీవన ఉత్సాహాన్ని సూచించే కాలం) ఈ రోజున కామేశ్వరి తంత్ర పూజలు, సరస్వతీ హృదయం మంత్ర పారాయణం చేసేవారు.

* శివ పురాణం ప్రకారం, కామ దేవుడు శివునిపై మన్మథ బాణం సంధించి భస్మమయ్యాడు..ఆయన భార్య రతీదేవి వసంత పంచమి రోజున సరస్వతీ దేవిని ప్రార్థించి తన భర్తను తిరిగి పొందింది..సరస్వతీ దేవి అనుగ్రహంతోనే, కామ దేవుడు తిరిగి జన్మించి సాంబ్ అనే రూపంలో వెలసినట్లు పురాణాలు చెబుతున్నాయి..అందువల్ల, ఈ రోజున ప్రేమ మరియు సౌందర్యానికి సంబంధించిన పూజలు చేస్తే జీవితంలో సౌభాగ్యం పెరుగుతుందనే నమ్మకం ఉంది.

* దేవీ భాగవతం ప్రకారం, సరస్వతీ దేవి త్రిపుర సుందరి రూపాలలో ఒకటిగా విరాజిల్లుతుందని పేర్కొనబడింది.పరాశక్తి త్రిపుర సుందరి అమ్మవారు మూడు ప్రధాన తత్త్వాలలో ప్రత్యక్షమవుతారు:

* మహా లక్ష్మీ - ఐశ్వర్యం, సంపద
* మహా సరస్వతీ - జ్ఞానం, విద్య
* మహా కాళీ - పరమ శక్తి, దుష్ట సంహారం

* ఈ తత్త్వాలను అనుసరించి, శ్రీవిద్య ఉపాసకులకు సరస్వతీ తత్త్వం అర్థం చేసుకోవడం అత్యంత ముఖ్యమైనది.



# శ్రీ దేవీ ఖడ్గమాల

(భాగము - 19)



# శ్రీ దేవీ ఖడ్గమాల

(భాగము – 19)

**చర్యానాథమయి :**

ఇక్కడ నుండి ఖడ్గమాలలో అమ్మను పూజించి జీవితంలో మోక్షం పొందిన ఉపాసకులందరి పేర్లు ప్రస్తావించబడ్డాయి. మనం భగవంతుడి నామ స్మరణ చేసినప్పుడు ఆ నామస్మరణ ద్వారా మోక్షము పొందిన వారు, లాభములను పొందిన వారి పేర్లను స్మరించుకుంటాము. హనుమాన్ చాలీసా పారాయణ చేస్తే రాముడు సంతోషిస్తాడు. అలాగే రామ రక్షా స్తోత్ర పారాయణ చేస్తే హనుమంతుడు సంతోషిస్తాడు. భగవంతునికి, శిష్యునికి మధ్య స్నేహం/అనుబంధం అలా ఉంటుంది. లోపాముద్ర లాంటి భక్తులు ఎవరైతే తమ జీవితాలను త్యాగం చేశారో, అమ్మ ముందర లొంగిపోయారో వారి పేర్లను జపిస్తే అమ్మ సంతోషిస్తుంది. అమ్మకు తన నామ జపం చేయడం కంటే కూడా అమ్మ భక్తులైన లోపాముద్ర, అగస్త్య, చర్యానాథ వంటి వారి పేర్లను స్మరించినపుడు ఆమె సంతోషిస్తుంది.. వారి పేర్లను పలించడంలో రహస్యం ఏమిటంటే వారి ద్వారా మనం అమ్మతో అనుసంధానం కావడమే.

సాధారణంగా మనం గాంధీ, పరమహంస వంటి మహాత్ముల గురించి వింటే వారి జీవితం గురించి తెలుసుకోవాలి అని అనుకుంటాము. వారి లాంటి అంతర్ దృష్టిని కలిగి ఉండటం మొదలవుతుంది. అదే విధంగా ఎవరైనా భక్తుని పేరు పలకడం ద్వారా మనం ఆ భక్తుని జీవితం గురించిన విషయాలను తెలుసుకుంటాం. ఇది మనలో స్ఫూర్తిని నింపడమే కాకుండా మనకు మార్గనిర్దేశం చేస్తుంది. మిత్రేశమయి, షష్ఠీశమయి, ఉడ్డీశమయి, చర్యానాథమయి, ప్రతీ పేరుకు ఒక అర్థం ఉంది.

మన జీవితంలో చేసే ప్రతి చర్య, ఉదయాన్నే మేలుకోవడం, స్నానం చేయడం, భోజనం చేయడం వంటి ప్రతీ చర్య అమ్మ చేత నియంత్రించబడుతుంది. మనం సత్యనారాయణ పూజ చేస్తున్నప్పుడు "పంచలోక పాలక పూజ" అని చేస్తాము. గణపతి మనకు సంకల్పాన్ని ఇస్తాడు. ఆ సంకల్పానికి బ్రహ్మ జీవం పోస్తాడు, ఆ సంకల్పాన్ని నెరవేర్చడానికి కావలసిన జ్ఞానాన్ని విష్ణువు ఇస్తాడు. రుద్రుడు ఆ సంకల్ప కోరికను సంహరిస్తాడు. కానీ ఈ నలుగురూ అమ్మ అనుగ్రహంతో వారి వారి కర్తవ్యాలను నిర్వర్తిస్తూ ఉంటారు.

చర్యానాథ మయి అంటే కేవలం మనుషుల వరకే పరిమితం కాదు. అన్ని జీవ రాశులను నియంత్రించే అధికారం మనకు లేదు. ఏ ఏ జంతువు ఎక్కడ ఎక్కడ ఉండాలి, దాని జీవనశైలి ఎలా ఉండాలి అనే విషయాలన్నీ ప్రకృతిలో నిర్ణయించబడి ఉన్నాయి. మనం వాటి నివాసాలను ఆక్రమించి అమ్మ విధించిన పరిమితులను దాటుతున్నాము. మనలను మనం క్రమశిక్షణలో పెట్టుకోవడానికి చర్యానాథమయి కావాలి.

సౌందర్య లహరి మొదటి శ్లోకంలో చెప్పినట్లు, అమ్మ దయతో, బ్రహ్మ సృష్టి కార్యం చేయడం, విష్ణువు సృష్టిని సజావుగా నడపడం మరియు రుద్రుడు ఈ సృష్టిని లయం చేయడం క్రమంగా జరుగుతున్నాయి. 'పంచప్రేతాసనాసీనా' బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వర, సదాశివ వీరందరూ గొప్ప శక్తులే, కానీ కేవలం వీరు అమ్మ లేకపోతే ప్రేతాలు మాత్రమే. అమ్మ సింహాసనానికి బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వరుడు నాలుగు కాళ్ళు/కోళ్ళు, సదాశివుడు ఆ సింహాసనం పైన ఉన్న పలక అవుతారు. అమ్మ సదాశివుని పైన ఆసీనురాలై ఉంటుంది. అప్పుడే ఈ పంచ ప్రేతాలు పంచ బ్రహ్మలు అవుతారు. 'పంచప్రేతాసనాసీనా పంచబ్రహ్మస్వరూపిణి' (లలితా సహస్ర నామం) మనం పంచ బ్రహ్మలకు భిన్నం కాదు, కానీ అమ్మే లేకపోతే ఈ పంచ బ్రహ్మలు కేవలం పంచ ప్రేతాలే అని మనం అర్థం చేసుకోవాలి. బ్రహ్మ, విష్ణు, రుద్ర, ఈశ్వరుల పరిస్థితే ఇలా ఉంటే ఇక మన గతి ఏమిటి? అమ్మే లేకపోతే మనం కూడా లేము.

ఒక కథ ఉంది, ఒక పాదచారి ఒక ఊరు మీదుగా వెళుతూ ఆ ఊరి సరిహద్దుకి చేరుకుంటాడు. పూర్వం రోజుల్లో శ్మశాన

వాటికలు ఊర్లల్లో కాకుండా ఊరి పొలిమేరలో ఉండేవి. అతనికి ఆ గ్రామంలోని మృతుల వివరాలు చాలా విచిత్రంగా అనిపించాయి. ఆ వివరాల ప్రకారం గ్రామంలో ఏ వ్యక్తి ఐనా గరిష్టంగా జీవించిన కాలం నాలుగు సంవత్సరాలు. కొందరు ఎనిమిది నెలలు, కొందరు మూడు నెలలు జీవించేవారు. ఆ పాదచారి ఆశ్చర్యపోయాడు మరి ఈ గ్రామంలో పిల్లలు ఎలా పుడుతున్నారు అని. అప్పుడు ఆ గ్రామం లోని ఒక వ్యక్తి వారికి ఒక నియమం ఉంది అని చెబుతాడు. ఏమిటి ఆ నియమం అంటే ఆ గ్రామంలోని వ్యక్తి వయస్సు అతను జీవించిన  సంవత్సరాలను బట్టి కాకుండా అతను భగవంతునితో అనుసంధానించబడిన సమయంతో లెక్కిస్తారు. ఒక వ్యక్తి భగవత్ స్మరణలో వెచ్చించిన సమయాన్ని బట్టి అతని జీవితాన్ని కొలుస్తారు. మిగతా సమయం అంతా మరణంగా పరిగణింప బడుతుంది. మన జీవితంలోని అన్ని క్రియలూ చర్యానాథమయి చేతనే నియంత్రించ బడతాయి. మన స్వభావాన్ని నియంత్రించేది అమ్మే!

మన ప్రతీ సాధారణ చర్య, భోజనం చేసేటప్పుడు కూడా మనం 'అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః' అంటాము. ఆమె మన జీర్ణ వ్యవస్థలో జీర్ణాగ్ని రూపంలో ఉంది. అమ్మ లేకపోతే జీవితమే లేదు. ఆమె మన జీవితంలో ప్రతీ చర్యలో ఇమిడి ఉంది. ప్రతీ చర్య మనం చేస్తున్నాము అనే భావనలో మనం ఉంటాం, ఎప్పుడైతే మనని మనం ఈ జీవితం నుండి వేరు చేసుకుంటామో అప్పుడు, "అమ్మే ప్రతీ చర్య చేస్తోంది. మనం కేవలం సాక్షులం  మాత్రమే" అని మనం తెలుసుకుంటాం.

64 కోట్ల మంది యోగినిలు మనలోనే ఉన్నారు. వారి శక్తిని మనం మనలోపల అనుభవిస్తాము. ఈ లౌకిక ప్రపంచంలో చేసే ప్రతీ  చర్యలోనూ ఆ శక్తిని మనం అనుభవించగలిగే ప్రయత్నం చేయాలి. అమ్మను  పొందటానికి  మనం ఏవేవో పూజలు, హోమాలు, జపాలు చేయవలసిన అవసరం లేదు. ఈ సాధారణ సాంసారిక జీవనంలో  మన రోజువారీ కర్మలు చేస్తూ కూడా అమ్మను గురించిన భావనను అనుభవించగలము. ఇంట్లో చేసే వంట అమ్మ కోసమే చేస్తున్నాము, నేను స్నానం చేస్తే అమ్మ కోసమే. ముస్తాబు అయితే అమ్మ కోసమే. భోజనం చేస్తే అమ్మ కోసమే. మనం చేసే ప్రతి పనీ అమ్మ కోసమే అని భావన చేస్తూ చేయడం ద్వారా అమ్మను గురించిన భావనను అనుభవించగలుగుతాము.

వృత్తి లేదా వ్యాపారం చేసేటప్పుడు,

"యా దేవి సర్వ భూతేషు వృత్తి-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః"

మనం ఆకలితో ఉన్నప్పు శరీరంపై దృష్టి పెట్టకుండా

"యా దేవీ సర్వ భూతేషు క్షుద్ధా రూపేణ సంస్థితా

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః

ఇలా అన్ని కర్మలూ అమ్మ కోసమే అనే భావనను పెంపొందించుకోవాలి.

మనకు అమ్మ చాలా అవకాశాలు ఇస్తుంది. జీవితాంతం పూజ గదిలో కూర్చుని పూజ చేయమని అమ్మ అనటంలేదు.

మనకు దాహం వేసినప్పుడు

"యా దేవి సర్వ భూతేషు తృష్ణా-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమ నమః"

మనం నిద్రపోతున్నప్పుడు, ఆవలిస్తున్నప్పుడు

"యా దేవి సర్వ భూతేషు నిద్ర-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః".

మనం నడుస్తున్నప్పుడు మనం నీడను చూస్తాము అప్పుడు

"యా దేవి సర్వ భూతేషు ఛాయా-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః".

ఒక కోరిక ఏదైనా కలిగినప్పుడు

"యా దేవి సర్వ భూతేషు ఇచ్ఛా-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః"

మహిళలను చూసినప్పుడు

"యా దేవి సర్వ భూతేషు మాతృ-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః".

మనం అయోమయంలో ఉన్నప్పుడు లేదా భ్రమలో ఉన్నప్పుడు

"యా దేవి సర్వ భూతేషు భ్రాంతి-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః".

అమ్మా! ఈ అయోమయం కూడా నువ్వే!

మనం ఒకరిపై దయతో ప్రవర్తించినప్పుడు.

"యా దేవి సర్వ భూతేషు దయా-రూపేణ సంస్థిత;

నమస్తస్యై నమస్తస్యై నమస్తస్యై నమో నమః".

ఈ విధంగా అమ్మను పూజించడానికి చాలా మార్గాలు ఉన్నాయి, సాధారణ మన రోజువారీ ప్రాపంచిక చర్య అయిన తినడం, త్రాగడం, నిద్ర లేవడం వంటి కర్మలన్నీ అమ్మ కోసమే అనుకోగలగాలి





# కాంచీపురం శ్రీవిద్యా జ్ఞాన పీఠం అప్‌డేట్

శ్రీ కాంచీ కామకోటి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామివారి ఆశీస్సులతో, శ్రీ విద్య జ్ఞాన పీఠం నిర్మాణ కార్యక్రమం జనవరి 19వ తేదీ ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది.

ఈ మహత్తరమైన కార్యానికి ముందు, గణపతి తర్పణం మరియు వాంఛా కల్ప గణపతి హోమం గురూజీ ,అమ్మ మరియు విశాలమ్మ తో కలిసి నిర్వహించారు.

స్థల సమీకరణ మరియు ప్రాథమిక పనులు

*పీఠ పరిధిలోని పశ్చిమ మరియు దక్షిణ వైపుల ప్రహరీలపై ఉన్న పాత కంచెను (barbed wire fencing) JCB సహాయంతో రెండు రోజులపాటు తొలగించడం జరిగింది.

*ఉత్తరం మరియు తూర్పు వైపుల పనులు త్వరలో ప్రారంభమవుతాయి.

*పొరుగు భూమి యజమానులతో కొన్ని సాంకేతిక సమస్యల కారణంగా, మన భూపరిధిని ఖచ్చితంగా నిర్ధారణ చేసేందుకు రీ-సర్వే (resurvey) జనవరి 28న నిర్వహించనున్నారు.

వాస్తు నియమాలు మరియు తాత్కాలిక నిర్మాణం

*వాస్తు ప్రకారం, భూసీమ పూర్తిగా మూసివేయకూడదు అంతర్గత నిర్మాణం లేకుండా, అందువల్ల 100' x 40' పరిమాణంలో తాత్కాలిక షెడ్ నిర్మించడం జరుగుతోంది.

*ఈ పనుల కోసం కాంట్రాక్టర్‌ను ఎంపిక చేసే ప్రక్రియ కొనసాగుతోంది.

ఆవరణ హరితవన ప్రణాళిక

*మూడు ఎకరాల హరితవన ప్రణాళిక అమలులోకి వచ్చింది.

*నక్షత్ర వనం, ఔషధ వనం అభివృద్ధి కోసం మొక్కల కొనుగోలు ప్రారంభించాం.

*ఈ పనులు వచ్చే నెలాఖరుకల్లా పూర్తవుతాయని ఆశిస్తున్నాము.

పీఠ నిర్మాణ ప్రణాళికలు

*పీఠ భవనం, ఒక అంతస్తు గల అపార్ట్‌మెంట్, యజ్ఞశాల నిర్మాణానికి సంబంధించి నిర్మాణ పనుల వివరాలను (structural details) ఖరారు చేసి, టెండర్ల ప్రక్రియను త్వరలో ప్రారంభించనున్నారు.

సేవా అవకాశం

*తక్షణమే నిర్మాణ పనుల పర్యవేక్షణ కోసం అనుభవజ్ఞులైన ఫీల్డ్ సూపర్వైజర్ అవసరం ఉంది.

*సేవ చేయుటకు ఆసక్తి గలవారు ముందుకు వచ్చి, సంస్థకు సహాయపడగలరు.

**CSR నిధులను పొందడంలో మనకు సహాయం చేయడానికి ఆసక్తి ఉన్న వారిని సంప్రదించి, మాకు (+91 80882 56632, +91 86087 47873) తెలుపవలసినదిగా మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము.**



# కాంచీపురంలో నిర్మించబడే శ్రీ విద్యా జ్ఞాన పీఠనిర్మాణమునకు తోడ్పడండి!

**శ్రీ మాత్రే నమః అన్ని విద్యలలో కెల్లా గొప్పది శ్రీవిద్య అని చెప్పబడుతుంది.**

ఎందుకంటే, దీనిలో ప్రాపంచిక, ఆధ్యాత్మిక లక్ష్యాలను చేరుకునే పద్ధతులు, అవకాశాలు మెండుగా ఉంటాయి. ఇటువంటి శ్రీవిద్యను అందరికీ నేర్పేవారు కరువైపోవడమే కాదు, ఆ విద్యను శాస్త్రబద్ధమైన రీతిలో ఉపాసన చేయడానికి అనువైన ప్రదేశాలు కూడా తగ్గిపోయాయి. ఏ ఉపాసన అయినా ఏదైనా క్షేత్రంలో చేస్తే ఫలితం ఎక్కువగా ఉంటుందని శాస్త్రాలు ఘోషిస్తున్నాయి. ఈ లోటును తీర్చడానికా అన్నట్లు సుప్రసిద్ధ శక్తి పీఠములలో ఒకటైన కాంచీపురంలో 9 ఎకరాల విస్తీర్ణంలో

ప్రసిద్ధ **శ్రీ విద్యా ఉపాసకులైన శ్రీ గురు కరుణామయ** గారిచే ఒక **శ్రీ విద్యా జ్ఞాన పీఠము** నిర్మించబడుతున్నది.

ఇందులో, శ్రీ విద్య ప్రధాన దేవత అయిన **రాజరాజేశ్వరి, సదాశివునిమీద** ఆశీనురాలై, 9 అడుగుల ఎత్తు గల విగ్రహ

రూపంలో భక్తులను అనుగ్రహిస్తుంది. అమ్మవారికి ఇరువైపులా 5 అడుగుల ఎత్తు గల విగ్రహ రూపంలో **రాజశ్యామల, వారాహీ** దేవతలు భక్తులలో ఆకర్షణ శక్తిని పెంచి, వారిని వ్యతిరేక శక్తులనుండి (నెగెటివ్ ఎనర్జీ) కాపాడుతూ ఉంటారు. అంతే కాదు. సంప్రదాయ రీతులలో విశాలంగా నిర్మించబడే యాగశాలలో అన్ని రకాల హోమ గుండములు, నిర్మాణం చేయబడతాయి. వీటితోబాటు, ఒక పెద్ద గోశాల, రెండు పుష్కరిణులు, వాటి చుట్టూ ఉపాసకులు కూర్చుని ధ్యానం చేసుకోవడానికి వసతులు, చిత్రాలలో చూపించిన విధంగా నిర్మించబడతాయి. నక్షత్రవనం, ఔషధ వనాలతో పాటు, శాస్త్రములలో చెప్పబడిన శ్రీ విద్యా సాధనకు సంబంధించిన అన్ని పుష్ప,ఫల, పత్ర వృక్షములు 3 ఎకరాల స్థలంలో పెంచబడతాయి. ఈ వనంలో నడిస్తే, అనేక ఆరోగ్య సమస్యలు తీరడజూలై కాకుండా, గ్రహ సంబంధమైన సమస్యలు కూడా పరిష్కరించబడతాయి అని నమ్మకము. వీటన్నింటితో బాటు, ఆసక్తి గల సాధకులు శాశ్వతంగా ఉండి ఉపాసన చేసుకోవడానికి, లేదా సంవత్సరంలో కొంత కాలం ఉండడానికి వీలుగా ప్రత్యేక వసతి గృహాలు నిర్మించబడతాయి.

కావున, భక్తులెల్లరూ ఈ బృహత్సంకల్పానికి దోహదపడుతూ, శ్రీవిద్యా ఉపాసకులకు మాత్రమే కాకుండా, పామర జనానికి కూడా ఉపయోగ పడే ఈ అద్భుత పీఠ నిర్మాణానికి ఇతోధికంగా విరాళాలు అందించి సహాయ పడవలసిందిగా వినమ్రంగా అర్థిస్తున్నాము.

ఆసక్తి గలవారు **+91 8088256632** నంబరునకు వాట్సాప్ సందేశం పంపగలరు.



దాతలు దిగువ ఇవ్వ బడిన **QR code** ను scan చేసి, విరాళాలు శ్రీ విద్యా లెర్నింగ్ సెంటర్ యొక్క యాక్సిస్ బ్యాంక్ అకౌంట్ నందు జమచేయవచ్చును.

మరిన్ని వివరములకు **8088256632, 9951998444, 8861858899** లలో ఏదైనా ఒక ఫోన్ నంబర్ ద్వారా సంప్రదించగలరు. డొనేషన్ ఇచ్చెడివారు వారివారి చిరునామా ఇచ్చినచో అమ్మవారి ప్రసాదము పంపించగలము.

The donation may be paid to the following account FROM ANY BANK ACCOUNT IN INDIA ONLY along with writing the DONOR name in the transaction slip for easy tracking. ALSO PLEASE PROVIDE YOUR PAN NUMBER FOR AUDIT

**Sri Vidya Learning Centre**
**Axis bank, Madhapur, Hyderabad, India.**
**Current Account No.: 918020064708498**
**Swift Code: AXISINBB553,**
**IFSC Code: UTIB0000553**
**PLEASE MESSAGE**
**+91 80882 56632, +91 86087 47873**
**IF YOU HAVE ANY QUESTIONS**



# ధ్యానం, ఆధ్యాత్మిక సాధనంలో శక్తివంతమైన సాధనం

(భాగం 2)



అభ్యాస సూచనలు

1. సంఖ్యలు లెక్కించడం (1 నుండి 30 వరకు)

*ప్రత్యేకంగా దృష్టి: 1 నుండి 30 వరకు సంఖ్యలు లెక్కించండి.

*మధ్య ఖచ్చితమైన నిశ్శబ్దత ఉండాలి: ఎలాంటి ఆలోచన, భావన లేదా ఇతర అనుభూతుల్లేకుండా పూర్తిగా నిశ్శబ్దంగా ఉండాలి.

*సత్యసంధత: ఎంత వరకూ మీరు నిశ్శబ్దంగా లెక్కించగలిగారో నిజాయితీగా గమనించండి.

2. వర్ణమాల న్యాసం (Varnamala Nyasa)

*అమ్ నమః, ఆమ్ నమః లాంటి నియాసాలను మన శ్రీగురు, గురు కరుణామయగారు శ్రీవిద్య సాధన ప్రారంభంలో నేర్పిన విధంగా ప్రాక్టీస్ చేయండి.

*కనీసం 3-5 నిమిషాలు భక్తితో అభ్యసించండి.

3. ఫోకస్, అవగాహన, ఏకాగ్రతను మెరుగుపరచడం

*మీరు పూర్తిగా కేంద్రీకృతంగా ఉన్న ఈ స్థితిని గమనించండి.

*దీని ద్వారా మనస్సు శాంతియుతంగా మారుతుంది, ఏకాగ్రత పెరుగుతుంది.

*నియంత్రిత సాధన ద్వారా మెల్లగా ధ్యానం ప్రక్రియలో జారగలుగుతారు.

పతంజలి యోగ సూత్రాలలో ధ్యాన సమయ పరిమాణాలు

స్వామి వివేకానంద వివరించిన ప్రకారం:

1.1 మాత్ర = 1 సెకను

2.1 ధారణ = 12 సెకన్లు

3.1 ధ్యానం = 12 ధారణలు = 12 × 12 = 144 సెకన్లు (2.4



రచన: డా. గౌతం రాజ



నిమిషాలు)

4.1 సమాధి = 12 ధ్యానాలు = 12 x 144 = 28 నిమిషాలు, 48 సెకన్లు

5.1 నిర్వికల్ప సమాధి = 12 సమాధులు = 5 గంటలు, 45 నిమిషాలు, 36 సెకన్లు

### స్వామి వివేకానంద ధ్యాన సాధన

*ఆయన ప్రతిరోజూ 3 గంటలు ధ్యానం చేసేవారు.

*శ్రీ రామకృష్ణ పరమహంస సమక్షంలో, స్వామి వివేకానంద ఒకసారి నిర్వికల్ప సమాధి స్థితిని పొందారు.

*శ్రీ రామకృష్ణ పరమహంస ఈ స్థితిని గుర్తించి, స్వామి వివేకానంద భవిష్యత్తు మిషన్ పూర్తి అయిన తర్వాతే ఈ అనుభవాన్ని మళ్లీ పొందేలా తాళం వేశారు.

### ధ్యాన స్థితిని పెంచుకోవడానికి సాధన

*సాధారణ వ్యక్తికి ధ్యాన స్థితి 3-4 సెకన్ల వరకు మాత్రమే ఉండగలదు.

*ధ్యానం 2.5 నిమిషాల వరకూ నిరంతరంగా కొనసాగించగలిగితే, అది మనోబలాన్ని, ఏకాగ్రతను పెంచుతుంది.

*నిరంతరం అభ్యాసం చేయడం ద్వారా సిద్ధులు (అద్భుత శక్తులు) ఉద్దీపితమవుతాయి.

### ఈ కాలంలో ధ్యానం ప్రాముఖ్యత

*ప్రస్తుతం, వ్యక్తులు సత్యం, న్యాయం (యమ-నియమాలు), ప్రాణాయామం, శరీర వ్యాయామం మొదలైన సాధనలతోపాటు ధ్యానం చేస్తే, సామాజిక మార్పు కూడా సాధ్యమవుతుంది.

*శ్రీవిద్యలో, గురువిచ్చిన మంత్రాన్ని ధ్యానం యొక్క లక్ష్యంగా తీసుకుని, దైవాన్ని కలుసుకోవడానికి సాధన చేయవచ్చు.

### ధ్యానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు

1.ఏకాగ్రత పెరుగుతుంది:

*ధ్యానం మనస్సుకు నిశ్శబ్దాన్ని అందిస్తుంది.

*ఏకాగ్రత, అవగాహన పెరుగుతుంది.

2.శరీర-మనస్సు సామర్థ్యాలు మెరుగుపడతాయి:

*స్మరణ శక్తి, భావన, దృష్టి కేంద్రీకరణ, హృదయవేగాన్ని నియంత్రించడం, అభ్యాసశక్తి, ఊహాశక్తి మొదలైనవి పెరుగుతాయి.

3.మనస్సు ప్రశాంతంగా మారుతుంది

*ఆందోళన తగ్గిపోతుంది, నిద్ర మెరుగుపడుతుంది.

*ధ్యానం మనస్సు, శరీరం, ప్రాణాలను సమతుల్యంగా ఉంచుతుంది.

### ధ్యానం కోసం ఉత్తమ ఆచరణలు

➤ ఎక్కడి నుండైనా ప్రారంభించండి!

*ధ్యానం కోసం అభ్యాసాన్ని ప్రారంభించడం అత్యంత ముఖ్యమైనది.

*"ఆత్మా పర్వదతే, జగత్ పర్వదతే" — మీలో మార్పు వస్తే, ప్రపంచంలో మార్పు వస్తుంది.

➤ చిన్నది ప్రారంభించండి, కాని స్థిరంగా ఉండండి

*5 నిమిషాలు మాత్రమే సరిపోతుంది.

*తరచుగా చేసే అభ్యాసమే గొప్ప ఫలితాలు ఇస్తుంది.

➤ ధ్యానం ప్రారంభించే ముందు కృతజ్ఞత చెప్పండి

*మీరు జీవించి ఉన్నందుకు, శరీర, మనస్సు, ప్రాణాలతో ఉన్నందుకు ప్రకృతికి కృతజ్ఞత తెలపండి.

➤ మొదట శాంతంగా కూర్చోండి, ధ్యానం తరువాతి దశ

*నిశ్శబ్దంగా 5 నిమిషాల పాటు కూర్చోవడం వల్ల ధ్యానాన్ని సులభంగా చేయగలుగుతారు.

➤ ప్రస్తుత యుగంలో ధ్యానం మరియు గడియారాన్ని ఉపయోగించడం

*చాలా మంది బహుళ కర్తవ్యాలు (Multitasking) చేస్తున్నారు, కాబట్టి,

*గడియారం సెకండ్స్ కదిలే విధంగా చూడండి (దృష్టి ఉపయోగించండి).

*గడియారం టిక్ టిక్ శబ్దాన్ని వినండి (శ్రవణేంద్రియాన్ని ఉపయోగించండి).

*గత 5 సెకన్లకు ఒకసారి ఊపిరి పీల్చండి, వదిలేయండి (శ్వాస నియంత్రణ).

*ఇలా చేసినప్పుడు మనస్సు ప్రతి క్షణం ధ్యాన స్థితిలోకి ప్రవేశిస్తుంది.

➤ ప్రతిరోజూ ఒకే స్థలంలో, ఒకే సమయానికి ధ్యానం చేయండి

*ఉదయం లేదా సంధ్యాకాలం ఉత్తమమైన సమయాలు.

➤ అనారోగ్యకరమైన ఆహారం, చెడు అలవాట్లు మానండి

*సాత్విక ఆహారం తీసుకోవడం, సద్గురువుల (సత్పురుషులు) దగ్గర కాలక్షేపం చేయడం ధ్యానాన్ని మరింత ప్రగాఢంగా చేస్తుంది.

### ధ్యానం సంబంధిత ఉత్తమ గ్రంథాలు

*శ్రీ గురు కరుణామయ గారి ఉపదేశాలు

*శ్రీ భగవద్గీత – 6వ అధ్యాయం

*పతంజలి యోగ సూత్రాలు మరియు వ్యాఖ్యానాలు

*రాజయోగం – స్వామి వివేకానంద

*శ్రీ రామకృష్ణ పరమహంస గోస్పెల్

*ఆత్మకథలు – స్వామి వివేకానంద, పరమహంస యోగానంద

*విజ్ఞాన భైరవ తంత్రం మరియు వ్యాఖ్యానాలు

శుభాశీస్సులు

సర్వే భవంతు సుఖినః   సర్వే సంతు నిరామయాః

సర్వే భద్రాణి పశ్యంతు   మా కశ్చిత్ దుఃఖ భాగ్ భవేత్

ఓం శాంతిః శాంతిః శాంతిః

శ్రీ మాతే నమః



# దీక్ష పొందిన తరువాత సాధకుడు సాధన ఎలా చేయాలి?

**గురువు** ద్వారా దీక్ష ప్రసాదించబడినప్పుడు, అది కేవలం ఆరంభము మాత్రమే కాదు, ఒక గొప్ప రూపాంతరముకూడా. సాధారణంగా, గురువు ఒక పవిత్ర మంత్రంను అందిస్తారు మరియు కొన్నిసార్లు ఒక యంత్రం లేదా ప్రతిమ ఆరాధనకు సంబంధించిన విధానాన్ని సూచిస్తారు. ఇది మీ ప్రస్తుత జీవితశైలికి పూర్తిగా కొత్తగా అనిపించవచ్చు లేదా అది మీ జీవితశైలికి ఒక పూరకంగా ఉండవచ్చు. ఏ విధంగానైనా, గురువు చెప్పినదాన్ని పూర్తిగా ఆమోదించి, ఖచ్చితంగా అనుసరించాలి.

### జపం మరియు ఆచరణకు ఆవలివైపు:

జపం మరియు ఆచరణకు మించి, గురువు మీకు ఒక కొత్త జీవితమార్గాన్ని అందిస్తారు. మీ దృక్పథం మారాలి, అది మారుతుంది. కోపం లేదా ఇతర నెగెటివ్ లక్షణాలను తగ్గించడం అసాధ్యం అని చెప్పడం సాధకునికి సమంజసం కాదు. అలాంటి అర్హతల కోసం ఎలాంటి కారణాలు లేదా న్యాయాలు ఉండకూడదు. బదులుగా, మీరు మార్పు చేసుకోవడానికి నిజమైన ప్రయత్నం చేయాలి. గురువు ఇచ్చిన మార్గదర్శకత్వం ప్రకారం మీ జీవనశైలి మారాలి. ముఖ్యంగా, ఏ సంఖ్యలో జపం చేయమని చెప్పినా, ఏ సమయానికి పూర్తిచేయమని చెప్పినా, మీరు దానిని తప్పక పాటించాలి.

## దీక్ష పొందిన తరువాత సాధకుని నుండి ఎలాంటి అంచనాలు ఉంటాయి?

గురువు సూచించిన మార్గదర్శకాలను అనుసరించడమే ఏకైక అంచనా. గురువు ఎప్పుడూ మీకు సామర్థ్యం లేనివి చెప్పరు. తొలుత, మీ రోజువారీ బాధ్యతలతో సాధన చేయడం అసాధ్యంగా అనిపించవచ్చు. అయితే, గురువుపై భక్తి, సమర్పణ భావం, మరియు నిజమైన ప్రయత్నం ఉంటే, ఏదైనా సాధ్యమవుతుంది.

దీక్ష పొందిన తరువాత, మీ ప్రాధాన్యత జగన్మాత (యూనివర్సల్ మదర్) అవ్వాలి. మీ జీవితంలో ఏ విఘ్నం వచ్చినా, మంత్ర జపం మరియు ఆచరణలను మొదటి ప్రాధాన్యంగా చూడాలి. కాలం ఉంటే చేస్తాను అనే దృక్పథం అజ్ఞానం. మీ రోజువారీ కార్యక్రమాల్లో కొంత సమయం కేటాయించి, చిన్న భాగాలుగా అయినా, గురువు చెప్పిన విధానాలను పాటించాలి.

అంతేకాక, ఈ జ్ఞానాన్ని ఇతరులకు విస్తరించాలి. గురువు అందించిన జ్ఞానం, గురువు భౌతిక రూపాన్ని విడిచిపోయిన తరువాత కూడా జీవితం పొందాలి. గురువు జ్ఞానంలో, మంత్రంలో చిరస్థాయిగా ఉంటారు.

మొత్తానికి, దీక్ష పొందడం కేవలం ఒక ఆచరణ కాదు, అది ఒక జీవితకాల ప్రస్థానం.
భక్తి, క్రమశిక్షణ, మరియు గురువుపై నమ్మకంతో దానిని గౌరవించండి.





# తిరుచెందూర్ మురుగన్ ఆలయం ఆరుపడై వీడు

**తమిళనాడు** లోని తిరుచ్చెందూర్ అనే తీర ప్రాంత పట్టణంలో వెలసిన తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయం శ్రీ సుబ్రహ్మణ్య స్వామివారి ఆరుపడైవీడు (ఆరు పవిత్ర స్వామివారి స్థలాలు) లో ఒకటి. సాధారణంగా మురుగన్ ఆలయాలు పర్వత శిఖరాలపై ఉండగా, ఈ ఆలయం సముద్ర తీరాన నదీ సమీపంలో ప్రత్యేకంగా వెలసి, దాని ఆధ్యాత్మిక, చారిత్రక ప్రాముఖ్యతను పెంచింది.

పురాణకథల ప్రకారం, ఈ ఆలయం శ్రీ మురుగన్ మరియు రాక్షసాధిపతి సూరపద్ముడి మధ్య జరిగిన యుద్ధానికి సంబంధించిందని చెబుతారు. వీరమహేంద్రపురం వద్ద సురపద్ముడిని ఓడించిన తరువాత, శ్రీ మురుగన్ తన శుద్ధి కోసం తిరుచ్చెందూర్‌కు వచ్చి, అక్కడ శివుని ఆరాధించి విశ్రాంతి తీసుకున్నట్లు శాస్త్రాలు వివరిస్తాయి. ఈ పవిత్ర ఘట్టం ప్రతివత్సరం స్కంద షష్ఠి ఉత్సవంలో భక్తుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడుతుంది.

ఈ దేవాలయంలో శ్రీ మురుగన్ తన కుడి చేతిలో కమల పుష్పం ధరించి, జడామకుటం (శివునితో అనుబంధాన్ని సూచించే ప్రత్యేక కిరీటం) ధరించిన రూపంలో భక్తులకు దర్శనం ఇస్తారు. ఈ విశిష్టమైన రూపం ఆయన పరమ శివభక్తుడిగా, ఆదిశక్తితో ఏకీభవించిన తత్వాన్ని వెల్లడిస్తుందని భక్తులు విశ్వసిస్తారు.

### పురాణగాథ – సూరపద్ముడితో యుద్ధం

శ్రీ మురుగన్ (కార్తికేయ, స్కంద) చరిత్రలో సూరపద్ముడితో జరిగిన యుద్ధం అత్యంత కీలక ఘట్టంగా నిలుస్తుంది. సూరపద్ముడు ఒక మహాశక్తిశాలి, గర్విష్టియైన అసురాధిపతి. అతడు అపారమైన శక్తిని సంపాదించి, దేవతలను క్షోభింపజేసి, సర్వలోకాల్లో అల్లకల్లోలం సృష్టించాడు. అతని బలమైన అహంకారం తో ఇంద్రుని బంధించి, ఇంద్రాణిని సొంతం చేసుకోవాలని ప్రయత్నించాడు. ఆపదలో ఉన్న ఇంద్రుడు పరమేశ్వరుని శరణు వెళ్లగా, శివుడు తన కుమారుడైన మురుగన్‌కు యుద్ధాన్ని చేపట్టి అసురరాజును సంహరించమని ఆదేశించాడు.

అమ్మవారి వరప్రసాదంగా లభించిన పరశక్తి రూపమైన 'వేల్' (శూలం)ను ధరించి, శ్రీ మురుగన్ భగవత్ కార్యాన్ని చేపట్టాడు. ఈ యుద్ధం గొప్ప విజృంభనతో అనేక రోజులు కొనసాగింది. మురుగన్ తన భయంకరమైన దివ్య సైన్యంతో, తారకాసురుడు, సింహముఖుడు వంటి సూరపద్ముని సహచరులను, సోదరులను వరుసగా సంహరించాడు.

సూరపద్ముడు మహా మాయామోహి. తన మాయాశక్తులతో అనేక రూపాలు ధరించి మురుగన్‌ను మోసగించేందుకు



ప్రయత్నించాడు. కానీ మురుగన్ తన దివ్య జ్ఞానంతో ఆ మాయలను ఛేదించి, వేల్ బలంతో శత్రువులను ఓడించాడు.

యుద్ధంలో చివరి ఘట్టంలో సూరపద్ముడు ఓడిపోవడం తప్పని సరి అని గ్రహించి, తాను మామిడి చెట్టుగా మారిపోతే రక్షించబడతానని భావించాడు. అయితే మురుగన్ తన వేల్‌తో ఆ చెట్టును రెండుగా చీల్చాడు. ఆ రెండు భాగాల నుంచి ఒకటి మయూరం (నెమలి), మరొకటి కుక్కుటం (కోడి ) గా రూపాంతరం చెందాయి.

సూరపద్ముని హృదయంలో అంతర్ లీనంగా ఉన్న భక్తిని గుర్తించిన మురుగన్, ఆయనను నశింపజేయకుండా, కృపాపూర్వకంగా నెమలిని తన వాహనంగా, కుక్కుటాన్ని తన ధ్వజంగా మార్చాడు. ఈ ఘటన ధర్మంపై అధర్మానికి గెలుపును సూచిస్తూ, భగవత్ కృప శత్రువులను సైతం మారుస్తుందని నిరూపించింది.

ఈ దివ్య ఘట్టాన్ని స్మరించుకునే ఉత్సవమే 'స్కంద షష్ఠి'. ఈ పండుగను సర్వ లోకాలలో మంచి-చెడుల మధ్య యుద్ధాన్ని, భక్తి, వినయంతోనే మోక్షాన్ని పొందగలనన్న సత్యాన్ని గుర్తు చేసుకునేలా భక్తులు ఘనంగా జరుపుకుంటారు.

### తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ శిల్పకళా వైశిష్ట్యం మరియు ప్రత్యేకతలు

సంఘ సాహిత్యము మరియు శిలప్పదికారం ప్రకారం, ఈ ఆలయం 2000-3000 సంవత్సరాల పురాతనమైనది అని విశ్వసించబడుతుంది. ఇది శ్రీ మురుగన్‌కు అంకితమైన అత్యంత ప్రాచీన దేవాలయాలలో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. తమిళనాడులోని బంగాళాఖాత సముద్ర తీరాన వెలసిన ఈ ఆలయం, ద్రావిడ శిల్పకళా ప్రాతినిధ్యాన్ని మిళితం చేసుకుని, ఒక అపూర్వమైన ఆధ్యాత్మిక నిర్మాణంగా ప్రసిద్ధిచెందింది.



1. ద్రావిడ శైలిలోని శిల్పకళా మహిమ

* ఆలయ ప్రధాన గోపురమైన రాజగోపురం, 157 అడుగుల ఎత్తుతో తొమ్మిది అంతస్థులతో అద్భుతంగా నిర్మించబడింది.

* ఈ గోపురంపై పురాణాల్లోని సంఘటనలు, దేవతామూర్తులు, ఇతర మతపరమైన చిహ్నాలు చెక్కబడిన అందమైన శిల్పాలను కలిగి ఉంది.

2. సముద్ర తీరంలోని ప్రత్యేకత

* సాధారణంగా అన్ని ఆలయాలు తూర్పు ముఖంగా ఉండగా, ఈ ఆలయం పశ్చిమ ముఖంగా ఉండటం ఎంతో అరుదైన విశేషం.

* సముద్ర అలలతో కలసిన ఆధ్యాత్మిక వాతావరణం, భక్తుల



మనసును ప్రశాంతంగా, భక్తిరసంతో నింపుతుంది.

3. శిల్పాలు మరియు శిల్పకళా వైభవం

* దేవాలయ ప్రాకారాలు, స్థంభాలు – వీటన్నిటినీ దేవతా శిల్పాలతో, దివ్యగాధలతో చెక్కి అలంకరించారు.

* శ్రీ మురుగన్ యొక్క సూరపద్మునిపై విజయగాధ, దివ్య నెమలి వాహనం, మహర్షుల విగ్రహాలు వంటి అనేక విశిష్ట శిల్పాలు ఉన్నాయి.

4. గర్భగృహ విశిష్టత (Sanctum Sanctorum)

* గర్భగృహంలో ప్రధాన మూర్తిగా శ్రీ మురుగన్ శాంతియుతమైన, దివ్య స్వరూపంతో కొలువై ఉన్నాడు.

* ఈ గర్భగృహం పై విమాన గోపురం శాస్త్రీయ శిల్పనిర్మాణ ప్రకారం నిర్మించబడింది.

5. ఆలయ సముదాయం (Temple Complex)

* ఆలయంలో షణ్ముఖ విలాస మండపం, ఉత్సవాలు, పూజలు నిర్వహించే స్థలంగా ఉంది.



* నంది మండపం, శివిలి మండపం – భక్తులకు దర్శన సౌలభ్యాన్ని కల్పిస్తూ, అందమైన శిల్పాలతో అలంకరించబడ్డాయి.

6. పవిత్రతీర్థం (నాజి కిణరు – Naazhi Kinaru)

* ఈ నాజి కిణరు అనే పవిత్ర కూపం, ఉప్పు నీటితో కూడిన సముద్ర తీరంలో తీపి నీరు అందించడం ఒక అద్భుతమైన అంశంగా ఉంది.

* దైవ ప్రభావంతో ఏర్పడినట్లు భావించబడే ఈ పవిత్ర తీర్థం, భక్తుల శారీరక, ఆధ్యాత్మిక శుద్ధికి ఉపయోగపడుతుంది.

7. పన్నీర్ ఆకుల విభూతి

* పన్నీర్ ఆకుల నుండి సిద్ధించిన పవిత్ర విభూతి, శ్రీ మురుగన్ సూరపద్మునిపై గెలుపును సూచించే పవిత్ర ద్రవ్యంగా పూజింపబడుతుంది.

* ఈ విభూతి అనేక వ్యాధులను నయం చేసే ఔషధ గుణాలను కలిగి ఉంది. ముఖ్యంగా ఎపిలెప్సీ, కుష్ఠ (లెప్రసీ), క్షయ (ట్యూబర్‌కులోసిస్) వంటి రోగాల నివారణకు ప్రసిద్ధి.

* శ్రీ ఆది శంకరాచార్యులు తన 'శ్రీ సుబ్రహ్మణ్య భుజంగ స్తోత్రం'లో దీనిని విశేషంగా కీర్తించారు.

* శ్రీ మురుగన్ 12 చేతుల శక్తిని సూచించే ఈ విభూతి, భక్తులకు భౌతిక, ఆధ్యాత్మిక రక్షణను ప్రసాదిస్తుంది.

ఈ దేవాలయం ద్రావిడ కట్టడ శైలికి, మురుగన్ భక్తులకు ఒక ఆధ్యాత్మిక కేంద్రంగా నిలిచి, భక్తుల జీవితాల్లో పవిత్రత, శాంతి, క్షేమాలను ప్రసాదిస్తున్నది.

**తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ దర్శన సమయాలు మరియు నిత్య పూజలు**

* ఆలయ దర్శన సమయాలు:
* ఉదయం: 5:00 AM – 12:00 PM
* సాయంత్రం: 5:00 PM – 9:00 PM
* నిత్య పూజా కార్యక్రమాలు
* సుప్రభాతం – తిరుపల్లి ఎళుచ్చి – 5:10 AM
* విశ్వరూప దర్శనం – 5:30 AM
* ధ్వజస్థంభ నమస్కారం – 5:45 AM
* ఉదయ మార్తాండ అభిషేకం – 6:15 AM
* ఉదయ మార్తాండ దీపారాధన – 7:00 AM
* కాలశాంతి పూజ – 8:00 AM – 8:30 AM
* కలశ పూజ – 10:00 AM
* మధ్యాహ్నకాల అభిషేకం – 10:30 AM
* మధ్యాహ్నకాల దీపారాధన – 12:00 PM
* సాయంకాల పూజ – 5:00 PM

* రాత్రి అభిషేకం – 7:15 PM

* రాత్రి పూజ – 8:15 PM

* ఏకాంత సేవ – 8:30 PM

* రహస్య దీపారాధన, గణపతి పూజ – 8:45 PM

* నడై తిరుకప్పిడుతల్ (ద్వారం మూసివేత) – 9:00 PM

* శత్రు సంహార పూజా విశేషం

* శత్రు సంహార పూజ భక్తులకు శత్రువుల నుండి రక్షణను కల్పించి, వారి జీవితంలో ధైర్యాన్ని, సంకల్పబలం పెంచే శక్తివంతమైన శక్తి కార్యం.

పూజా ప్రయోజనాలు:

* ప్రతికూల శక్తులను తొలగించడం

* ఆర్థిక నష్టాలు, అప్పులను తొలగించి, ఐశ్వర్యాన్ని పెంపొందించడం

* మంగళ (అంగారక) దోష నివారణ

* వ్యాపారం, ఉద్యోగ ప్రగతి, ఆరోగ్య రక్షణ

* దుష్ట శక్తుల నుండి కుటుంబాన్ని రక్షించడం

* మానసిక, శారీరక వ్యాధుల నుండి విముక్తి

పూజా విధానం:

1 గణపతి పూజ – విఘ్నాలను తొలగించడానికి

2 పుణ్యాహవాచన, మహాసంకల్పం

3 కలశ స్థాపన, నవగ్రహ పూజ

4 కలశ పూజ మరియు ప్రధాన హోమం

5 పూర్ణాహుతి – హోమ సమాప్తి

6 మంగళ ఆరతి – దేవుని కృప పొందేందుకు

7 ప్రసాద వితరణం – భక్తులకు పవిత్ర ప్రసాదం

8 వేద ఆశీర్వచనం మరియు బ్రాహ్మణ భోజనం

ఈ శత్రు సంహార హోమం భక్తులకు శాంతి, విజయాన్ని మరియు భద్రతను అందించేందుకు శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుంది.

తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ విశేషమైన రోజులు & ప్రత్యేక పూజలు

ప్రత్యేక రోజుల్లో ఆలయం ఉదయం 1:00 AM నుండే తెరవబడుతుంది.

నెలవారీ ప్రత్యేక పూజలు

1. విశాఖం (Visakam) పర్వదినం (సాధారణంగా మే లేదా జూన్‌లో)

శ్రీ షణ్ముఖ స్వామికి ప్రత్యేక అభిషేకం నిర్వహించబడుతుంది.

రాత్రివేళలో ఉత్సవ విగ్రహం.procession లో వాహన సేవ జరుగుతుంది.

2 శుక్ల షష్ఠి (Sukla Sashti) పూజ (ప్రతి తమిళ మాసంలో)

ప్రత్యేక పూజ అనంతరం శ్రీ మురుగన్ ఉత్సవ విగ్రహం.procession లో ఊరేగింపు జరుగుతుంది.

3 కార్తీకై (Karthigai) పర్వదినం (ప్రతి మాసం)

* 108 తిరువిళక్కు పూజ (108 దీపాలతో విశేష పూజ)

* జయంతి నాధరికి ప్రత్యేక అభిషేకం

* సువర్ణ రథోత్సవం (బంగారు రథంపై ఉత్సవ విగ్రహ ఊరేగింపు)

4 తమిళ మాస ప్రారంభోత్సవం (ప్రతి నెలా మొదటి రోజు)

* గణపతి హోమం & ప్రత్యేక పూజలు

* రాత్రి వేళలో ఉత్సవ మూర్తి.procession లో ఊరేగింపు

5 తమిళ మాసం చివరి శుక్రవారం

* ప్రత్యేక పూజ, ఉత్సవ విగ్రహ ఊరేగింపు

6 చిత్తిరై మాసం (Chithirai – ఏప్రిల్-మే మధ్య)

* అన్నాభిషేకం & ప్రత్యేక పూజలు

* రాత్రి ఉత్సవ మూర్తి.procession లో ఊరేగింపు

7 పురటాసి మాసం (Purattasi – సెప్టెంబర్-అక్టోబర్ మధ్య)

* నవరాత్రి ఉత్సవం 9 రోజులు ఘనంగా జరుపుకుంటారు.

8 ఐప్పసి మాసం (Aippasi – అక్టోబర్-నవంబర్ మధ్య)

* అన్నాభిషేకం & ప్రత్యేక పూజలు

* రాత్రి ఉత్సవ మూర్తి.ఊరేగింపు

9 పంగుని ఉత్రం (Panguni Uthiram – మార్చి-ఏప్రిల్ మధ్య)

* అరుళ్మిగు వళ్లీ తాయార్ తిరుకల్యాణం (శ్రీ మురుగన్ కల్యాణ ఉత్సవం)

* తిరుచ్చెందూర్ మురుగన్ ఆలయ వార్షిక ప్రత్యేక ఉత్సవాలు

1. మాసి ఉత్సవం (Masi Festival) – ఫిబ్రవరి-మార్చి



* శ్రీ మురుగన్ & దేవయానీ, వల్లీ తాయార్ వివాహ మహోత్సవం

* 3 లక్షల మంది భక్తుల సమక్షంలో ఘనంగా జరుపబడుతుంది

* విశేష ఘట్టాలు:

✓ తీర్థవారి ఉత్సవం: సముద్రంలో శ్రీ మురుగన్ ఉత్సవ మూర్తి పవిత్ర స్నానం

* 7వ రోజు: సిగ ప్పు సాతి (Sikappu Saathi)

* 8వ రోజు: పచ్చై సాతి (Pachai Saathi)

* 10వ రోజు: రథోత్సవం (Car Festival)

* 11వ రోజు: తెప్పోత్సవం (Floating Festival)

2 వైకాసి విశాఖం (Vaikasi Visagam) – మే-జూన్

* శ్రీ మురుగన్ అవతార మహోత్సవం

* భక్తులు ఉపవాసం చేసి, విశేష అభిషేకం & పూజల్లో పాల్గొంటారు

* శ్రీ మురుగన్ ఉత్సవ మూర్తి.procession భక్తుల మధ్య ఊరేగింపు

3 ఆవణి బ్రహ్మోత్సవం (Avani Brahmotsavam) – ఆగస్టు-సెప్టెంబర్

2 లక్షల మంది భక్తుల హాజరుతో ఘనంగా జరుపబడే ఉత్సవం

ప్రధాన ఉత్సవాలు:

* 7వ రోజు: సికప్పు సతి (Sikappu Sathi)

* 8వ రోజు: పచ్చై సతి (Pachai Sathi)

* 10వ రోజు: రథోత్సవం (Car Festival)

4 స్కంద షష్ఠి ఉత్సవం (Skanda Sashti) – అక్టోబర్-నవంబర్

* శ్రీ మురుగన్ సురపద్మునిపై విజయానికి స్మారకంగా జరుపబడే 6-రోజుల ఉత్సవం

* విశేష ఘట్టాలు:

* సూరసంహారం: మురుగన్ & సురపద్ముని మధ్య యుద్ధం నాటకరూపంలో ప్రదర్శన

* ఉపవాస దీక్షలు & ప్రత్యేక పూజలు

* ఉత్సవ విగ్రహ.procession

* కావడి సమర్పణ: భక్తుల దీక్షా రూపం

* కంద షష్ఠి కవచం పారాయణం

* ఉత్సవం తీరాక, శ్రీ మురుగన్-వల్లీ దేవయాని తిరుకల్యాణం

* ఆలయ సమీపంలోని ముఖ్యమైన దర్శనీయ స్థలాలు

1 వల్లీ గుహ (Valli Cave – దత్తాత్రేయ గుహ)

* వల్లీ తాయారు తపస్సు చేసిన ప్రదేశంగా భక్తులు విశ్వసిస్తారు

* శిల్పకళా అద్భుతమైన ప్రతిమలు & పౌరాణిక చిహ్నాలు ఉన్నాయి

2 నాజి కిణరు (Naazhi Kinaru)

* శ్రీ మురుగన్ తన వేల్‌తో భూలోకంలో స్వచ్ఛమైన నీటి ఊట సృష్టించిన పవిత్ర స్థలం

* భక్తులు ముందుగా సముద్రస్నానం చేసి, ఆపై నాజి కినారు నీటిలో స్నానం చేస్తారు

3 కులశేఖరపట్టిణం (Kulasekarapattinam) – 20 కి.మీ దూరంలో

* ముత్తారమ్మన్ ఆలయం & దసరా ఉత్సవాలు ప్రసిద్ధం

4 తిరునెల్వేలి (Tirunelveli) – 60 కి.మీ

* నెల్లైఅప్పర్ ఆలయం (శివాలయం) దర్శించవచ్చు

* ప్రసిద్ధమైన తిరునెల్వేలి హల్వా రుచి ఆస్వాదించవచ్చు

* ఆలయ దర్శన టిక్కెట్ల వివరాలు

* ధర్మ దర్శనం: ఉచితం

* శిరప్పు దర్శనం: ₹20

* వీరైవు దర్శనం: ₹100

* ఆధి వీరవు దర్శనం: ₹250

* అర్చన: ₹200

* సంప్రదింపు సమాచారం

* ఉళ్తుర్తై నంబర్: 04639242270

* ఆఫీస్ నంబర్: 04639242221

* విదుతి నంబర్: 04639242271

అధికారిక వెబ్ సైట్:

Tiruchendur Murugan Temple

* ఆలయానికి ఎలా చేరుకోవాలి?

విమాన మార్గం

✈ తూత్తుకుడి విమానాశ్రయం (40 కి.మీ)

➡ అక్కడినుండి టాక్సీ లేదా బస్సు ద్వారా ఆలయానికి చేరుకోవచ్చు.

* రైలు మార్గం

* తిరుచ్చెందూర్ రైల్వే స్టేషన్

➡ చెన్నై, మధురై, కోయంబత్తూరు నుండి అనేక రైళ్లు అందుబాటులో ఉన్నాయి

➡ స్టేషన్ నుండి ఆలయం 2 కి.మీ మాత్రమే – ఆటో లేదా బస్సు లభ్యం.

* బస్ మార్గం

* చెన్నై, పుదుచ్చేరి, కోయంబత్తూరు నుండి నేరుగా బస్సులు అందుబాటులో ఉన్నాయి

➡ బస్ స్టాండ్ ఆలయానికి అతి సమీపంలోనే ఉంది

* రోడ్డు మార్గం

* ఎన్‌హెచ్ 44 ద్వారా చెన్నై నుండి – 629 కి.మీ

* బెంగళూరు నుండి – 550 కి.మీ

శ్రీ మురుగన్ కృపతో భక్తులందరికీ శాంతి, ఐశ్వర్యం కలగాలని ఆశిస్తూ.....





# శ్రీ విద్య ఉపాసకులు తమ సంపదని ఎలా వినియోగించుకోవాలి?

ధనం ఉపాసనకు సహజమైన ఫలితం. చరిత్ర దీనికి సాక్ష్యం—సంత్ త్యాగరాజా, భక్త రామదాసు వంటి మహాత్ములు భక్తిలో మునిగిపోయినా, ధనం వారిని వెతుక్కుంటూ వచ్చింది. అయితే, ధనం మాయ మాత్రమే. దీన్ని సరైన రీతిలో అర్థం చేసుకొని, సద్వినియోగం చేయాలి.

శ్రీ విద్య ఉపాసకుని దృష్టిలో శరీరమూ, జీవితం కేవలం ఒక సాధనమే, అలాగే ధనం కూడా సేవ కొరకు ఒక సాధనమే. తాను, తన కుటుంబం సౌఖ్యంగా ఉండటానికి కావలసినంత తీసుకోవడం తగినదే, కానీ ధన సంపాదన యొక్క గొప్ప లక్ష్యం—జగతికి మేలు చేయడం కావాలి.

లక్ష్మి స్థిరంగా ఉండే శక్తి కాదు, ఆమె స్వభావం ప్రవాహం. "క్లీం"— క్, లీం అనే బీజాక్షరాలలో "లా" అంటే ప్రవాహం. ఆమె బ్యాంక్ లాకర్లలో లేదా మ్యూచువల్ ఫండ్లలో నిల్వ చేయటానికి ఉద్దేశించినదికాదు. కాని, చాలామంది స్త్రీలు బంగారు ఆభరణాలతో తమ లాకర్లను నింపేసి, తామైతే ఇవేమీ లేకుండా తిరుగుతూ ఉంటారు. ఇది మాయ యొక్క నాటకం, ధనం ఉన్నవాళ్లను కూడా మోసగించగలదు.

### శ్రీ విద్య ఉపాసకునికి ధనం లేనప్పుడు

శ్రీ విద్య ఉపాసకునికి కొన్ని సమయాల్లో ధనం లభించకపోవచ్చు. అలాంటి వేళల్లో ఆత్మ పరిశీలన చేసుకోవాలి:

"నా ప్రాథమిక అవసరాల కోసం తగినంత ధనం ఉందా?"

* ఉంటే—ఎటువంటి బాధ కూడా ఉండకూడదు.

* లేకపోతే, దేవిని ప్రార్థించాలి:

"అమ్మా! నాకు తెలుసు, ధనం ముఖ్యమైన లక్ష్యం కాదు. అయినప్పటికీ, ఈ ఆర్థిక లోటు నన్ను వేధిస్తోంది. నా స్వేచ్ఛకు అవరోధమవుతోంది. నీ చిత్తానుసారం, కొంత ఉపశమనం కలిగించగలవా?"

ధనం రావొచ్చు, రాకపోవచ్చు. భౌతిక సంపద అనేది గత జన్మల కర్మఫలమే. ప్రపంచంలోని గొప్ప ధనవంతులు కూడా ఈ నిజాన్ని అర్థం చేసుకున్నారు. బిల్ గేట్స్ వంటి వారు విపరీతమైన సంపదను

సంపాదించినా, దాని అశాశ్వతతను గ్రహించి, అధిక భాగాన్ని వైద్య పరిశోధన మరియు సేవలకు అంకితం చేశారు.

ధనాన్ని పంచే ధర్మం

ఒక శ్రీ విద్య ఉపాసకుడు ధనం పంచుకోవాల్సిన ధర్మాన్ని పాటించాలి.

* జ్ఞానాన్ని పంచినవాడు బ్రాహ్మణుడు అవుతాడు.

* ధనాన్ని పంచినవాడు రాజు అవుతాడు.

ఇవి నాలుగు చాతుర్వర్ణాలలో అత్యున్నతమైన జీవన మార్గాలు. ఇది కులవ్యవస్థకు సంబంధించిన విషయం కాదు, జీవన విధానానికి సంబంధించినది.

తన ఆదాయంలో కనీసం 10% తనకే చెందదని గుర్తుంచుకోవాలి. ఈ భాగాన్ని దానం చేయాలి—ధర్మచరణకు, సేవకు, ఆధ్యాత్మిక పరిపూర్ణత కోసం వినియోగించాలి. మిగతా 90% తన అవసరాల కోసం ఉపయోగించుకోవచ్చు.

ధనాన్ని కూడబెట్టడం వృథా

ఒక వ్యక్తికి 25,000 కోట్లు సంపాదించడం ఏమి ప్రయోజనం? ధనం ఒక సాధనం మాత్రమే, దాన్ని అభివృద్ధికి వినియోగించాలి, నిల్వ చేయడమే లక్ష్యంగా కాకూడదు. అందుకే శ్రీ సూక్తం ఇలా ప్రార్థించమని చెబుతుంది:

"అమ్మా! ధనం నా ద్వారా ప్రవహించేలా చేయు, నేను పుణ్యకర్మ సంపాదించగలను."

ఈ సిద్ధాంతాన్ని ఒక చిన్న ఉదాహరణతో అర్థం చేసుకోవచ్చు:

ఒక తిండిపోతున్న వ్యక్తి నశించబోతూ ఉంటే, మరొకరు నీళ్ళ కలశాన్ని మీ చేతికి అప్పగిస్తారు. మీరు ఆ నీటిని దాహంతో మాడిపోతున్న ఆ వ్యక్తికి ఇచ్చినప్పుడు, ఆ నీరు మీది కాకపోయినా, పుణ్యం మాత్రం మీకు వస్తుంది.

ఎంతో మంది పేదరికంలో బాధపడుతున్నారు. కొన్ని మంది ఒక్క సారీతోనే జీవితం గడుపుతున్నారు. నేను ఒకసారి ఒక వృద్ధ మహిళను కలిశాను, ఆమెకు ఒకే ఒక పాత సారీ మాత్రమే ఉంది. ఆమె స్థితి చూసి విదేశాల నుంచి తెచ్చిన కొత్త పట్టుచీరలను అందజేశాను—ఐదు చీరలు ఇచ్చాను. ఆమె కన్నీళ్లు కార్చుకుంటూ, "నా జీవితంలో ఎన్నడూ ఇంత ధనం చూడలేదు!" అని అన్నారు.

ఆమె ఎలా బ్రతుకుతుందో అడిగితే, ఒక హృదయ విదారకమైన నిజం చెప్పారు:

"నాన్నా! స్నానం చేసిన తర్వాత, నా సారీలోని తేమ ఆరిపోయే వరకు ఇంటి వెనుక దాక్కొని ఉంటాను. అది ఆరిన తర్వాతనే మళ్లీ ధరించగలను."

ఈ లోకంలో ఇంకా ఇలాంటి బాధలు ఉంటే, ధనాన్ని కూడబెట్టడంలో ఎలాంటి అర్థం ఉంది?

సత్యమైన రాజుల వారసత్వం

ధర్మ శాస్త్రాలు స్పష్టంగా చెబుతున్నాయి:

"భూమిపై ఎప్పటి వరకు ఒక రాజుని పేరు నిలిచివుంటుందో, అంతకాలం అతని ఆత్మ స్వర్గంలో నిలిచివుంటుంది."

గతంలో ధర్మ రాజులు ఈ న్యాయాన్ని పాటించారు. చౌల్ట్రీలు (సత్రాలు ) నిర్మించి, అన్నదానం,

వసతి కల్పించారు. చెన్నైలోని రాజా బహదూర్ సత్రం , ఇప్పటికీ ఆ రాజు జీవించి ఉన్నట్టు వారి కీర్తిని నిలిపి ఉంచింది. ఆ రాజు లేరు, కానీ వారి స్మృతిలో జీవిస్తున్నారు.

ధనాన్ని సరైన మార్గంలో వినియోగించే విధానం

1. విగ్రహ ప్రతిష్ఠాపన – దేవాలయంలో దేవతా విగ్రహాన్ని ప్రతిష్టించాలి. అందులో జరిగే పూజల పుణ్యం తరతరాలకు లభిస్తుంది.

2. పాఠశాలలు, ఆసుపత్రుల నిర్మాణం లేదా దేవాలయ,పీఠాల నిర్మాణంలో సహాయం – వేల మందికి ఇది సుభిక్షాన్ని అందిస్తుంది. దేవాలయాల ,పీఠాల నిర్మాణానికి సహాయపడడం, కేవలం మన తరాలకు కాదు, పూర్వీకులకు కూడా శ్రేయస్సును కలిగిస్తుంది.

3. పేదలకు అన్నదానం, ఆశ్రయం కల్పించడం – ఇలాంటి సేవలు అనంతమైన పుణ్యాన్ని ప్రసాదిస్తాయి.

ధనం అనేది పరీక్ష

ధనం వచ్చినప్పుడు భోగం కూడా వస్తుంది. భోగం కూడా ఆమె చేతి పరీక్షే. ఒకదశలో, తప్పు చేస్తే, అంతే——ఆమె ధనాన్ని తీసుకుని వెళ్ళిపోతుంది.

అప్పుడు ఆమె ప్రశ్నిస్తుంది:

"నీవు నన్ను కావాలనుకుంటున్నావా, లేక నా ధనమా?"

చతురుడైన ఉపాసకుడు ఇలా సమాధానం ఇస్తాడు:

"అమ్మా! నీ తరుపున ఈ ధనాన్ని లోకానికి దానం చేస్తాను, కానీ నీకే నేను అంకితం. నువ్వే నా ధనం, నిన్ను తప్ప మరేదీ నేను కోరను."

ఇదే శ్రీ విద్య ఉపాసకుని పరిపూర్ణ సమాధానం.

శ్రీ మాత్రే నమః!

# గురువు దీవెనలతో సమాజానికి ఓ సేవ చేసే వ్యక్తిగా మారగలుగుతున్నాను



లక్ష్మి వెంకట్రామన్

**శ్రీ మాత్రే నమః | శ్రీ గురుభ్యో నమః ||**

గురుర్ బ్రహ్మ గురుర్ విష్ణుః గురుర్ దేవో మహేశ్వరః   గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః

ఈ శ్లోకాన్ని బాల్యం నుండి జపిస్తూనే ఉన్నాను. కానీ, దాని యథార్థార్థాన్ని పూర్తిగా గ్రహించిన తరువాత మాత్రమే దానిని ఉచ్చరించేటప్పుడు నాకు అపారమైన ఆనందం కలుగుతోంది.

ఎక్కడి నుండి మొదలుపెట్టాలో తెలియదు, కానీ నా జీవితంలో శ్రీగురువు ప్రవేశించిన విధానం ఓ అద్భుతమైన అనుభవం. ఆ తరువాత, ఇది అమ్మ వారి సంకల్పమే అని నాకు స్పష్టమైంది. చిన్నతనం నుండే మా కుటుంబ సంప్రదాయంవల్ల నాకు ఆధ్యాత్మిక ఆసక్తి పెరిగింది. ప్రతిరోజూ భగవంతుని ముందు దీపం వెలిగించడం, కొన్ని శ్లోకాలను పారాయణం చేయడం, నైవేద్యం సమర్పించడం మాత్రమే నా పూజా పద్ధతి.

అయితే 2021 సంవత్సరంలో అనూహ్యమైన మార్పు నా జీవితంలో ప్రవేశించింది. అర్థం కాని రీతిలో నా మనస్సు లలితా సహస్రనామాన్ని నేర్చుకోవాలని ఉరకలెత్తింది. ఆశ్చర్యకరంగా, అమ్మ తానే సరైన వ్యక్తిని నా ముందు ఉంచి, శుద్ధోచ్చారణంతో నేర్పించేలా చేసింది. ఆ ఉపదేశాన్ని స్వీకరించిన తరువాత, తొలుత కొన్ని రోజులు మాత్రమే పారాయణం చేసేవాన్ని. కానీ, ఆ ఉచ్చారణలో నేను నైపుణ్యం సంపాదించిన కొద్దీ, పారాయణానికి గల అంతరాలు తగ్గిపోయాయి.

ఈ సమయంలో అమ్మ నన్ను అంతర్గతంగా శోధన చేయిస్తూ దేవి ఆరాధన, శ్రీవిద్య గురించి అన్వేషించేలా చేసింది. ఈ ప్రయత్నంలోనే శ్రీ గురువుల యూట్యూబ్ వీడియోలు చూస్తూ శ్రీవిద్య మార్గం వైపు నా పయనం ప్రారంభమైంది. 2022లో మాడ్యూల్ 1లో చేరే ముందు, నేను గురువుల యూట్యూబ్ వీడియోలన్నింటినీ దాదాపుగా చూసినట్టు ఉంది!

గురువులో చేరాలా, వద్దా అనే అనుమానం తొలుత కలిగింది, ఎందుకంటే నాకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. అంతటి దీక్ష, ఆచరణలు నేను నిర్వహించగలనో లేదో అనే సందేహం కలిగింది. కానీ గురువుతో మాట్లాడిన వెంటనే ఆయన మాటలు నాకు అపారమైన ధైర్యాన్ని అందించాయి. మొదటి మాడ్యూల్ పూర్తయ్యేందుకు ఏకంగా సంవత్సరం పట్టింది, కాని గణపతి, బాలా మంత్ర దీక్ష పొందిన తర్వాత జీవన మార్గంలో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయి.

### మంత్రసాధన ద్వారా మార్పులు

* మొదట్లో నాలో ఉన్న భయాలు, అనుమానాలు, నిరాశలు ఒక్కొక్కటిగా తొలగిపోయాయి.
* బాలా మంత్రం వల్ల నాకు గణనీయమైన ఆంతరంగిక మార్పులు జరిగాయి.
* కోపం తగ్గింది.
* భౌతిక సంపదపై అధిక ఆసక్తి తగ్గిపోయింది.

* ఏదైనా వస్తువులపై అనుచితమైన ఆసక్తి తగ్గి, అసలైన అంతర్ముఖత పెరిగింది.
* రెండు సంవత్సరాల క్రితం నాలో ఉన్న వ్యక్తిత్వం మరియు ప్రస్తుత నాలో ఉన్న మార్పులు చూశాక నేను నేనే ఆశ్చర్యపోతున్నాను!

శ్రీగురువు చెప్పినట్టు మంత్రసాధన నేరుగా చక్రాలపై పనిచేస్తుంది. మంత్రశక్తి కారణంగా మానసిక స్థాయిలో ఎన్నో మార్పులు కలుగుతాయి. గురుపదసేవా, శ్రీవిద్య తత్త్వాలను చదవటం ద్వారా గురుని గొప్పతనాన్ని మరింతగా గ్రహించగలిగాను.

"లలితా సహస్రనామాన్ని ఫలాపేక్ష లేకుండా పారాయణం చేసినవారికి అమ్మ తానే గురువుని చూపిస్తుంది" అనే ఒక మాట చదివినప్పుడు ఆశ్చర్యపోయాను. నిజానికి, అదే నా జీవితంలో జరిగింది! నాకు గురువుల అవసరం ఉందని తెలియకుండానే అమ్మ తానే నన్ను గురువుల వద్దకు నడిపించింది.

చాలామంది శ్రీవిద్యలోకి ప్రవేశించిన తరువాత సహస్రనామ పారాయణం చేస్తారు. కాని నా దారిలో అది పూర్తి భిన్నంగా జరిగింది. ఇవన్నీ అమ్మనే చేస్తున్నదని నాకు స్పష్టంగా అర్థమయ్యింది. అప్పటి నుంచి ఏది జరిగినా అది అమ్మ సంకల్పమే అని పూర్తిగా విశ్వసించాను.

### గురువు అనుగ్రహం ద్వారా పరివర్తన

* శ్రీ రాజశ్యామలా మంత్ర దీక్ష తీసుకున్న తరువాత నా హృదయంలో దయాభావం, మానవత్వం మరింత పెరిగింది.
* అందరికీ సహాయం చేయాలనే తపన, సేవా భావం కూడా గురువుల అనుగ్రహంతో పెరిగింది.
* నా అంతరంగంలో మరింత శాంతి, తృప్తి, పరిపక్వత ఏర్పడింది.

### గురువుల ఉపదేశాలు – జీవన మార్గదర్శకత్వం

### గురువులు బోధించే ప్రాముఖ్యమైన సిద్ధాంతం:

1. ప్రపంచాన్ని ఎప్పుడూ అంగీకరించాలి
2. స్వీయపరిశీలన నిరంతరం కొనసాగించాలి

శ్రీ గురువు సత్సంగాలు, ఉపదేశాలు మనలోని అనేక అపోహలను తొలగిస్తూ ఆధ్యాత్మిక ప్రగతిని అందిస్తున్నాయి. శ్రీ విద్య లెర్నింగ్ సెంటర్ (SVLC) యొక్క అత్యంత విశిష్ట లక్షణం ఏమంటే జీవితంలో ఆధ్యాత్మికతను సహజంగా మిళితం చేసుకోవచ్చు. ధ్యానం, పూజలు చేయాల్సిన సమయం కోసం ఒత్తిడికి లోనయ్యే అవసరం లేదు.

### ముగింపు

గురువు దీవెనలతో సమాజానికి ఓ సేవ చేసే వ్యక్తిగా మారగలుగుతున్నాను. మన జీవితానికి నిజమైన విలువను చేరుకునే మార్గం ఆధ్యాత్మిక సాధనతో ముడిపడి ఉంది. గురువులు ఇచ్చిన మార్గదర్శకత్వాన్ని మనం అనుసరిస్తే జీవితంలో అసలైన ప్రశాంతత, ఆనందం, తృప్తి లభిస్తుంది.

శ్రీ గురువు, పరాశక్తి అనుగ్రహం మనపై నిరంతరం ఉండాలని ప్రార్థిస్తూ...

"శ్రీ మాతే నమః"



# బాలల విభాగము

# పేద బ్రాహ్మణుడు మరియు బంగారు మామిడిపండ్లు



సంకలనం:
శ్రీమతి ఇంద్రాణి యశోద కొంపెల్ల

**వృందావనానికి** సమీపంలోని ఓ చిన్న గ్రామంలో, ఓ పేద బ్రాహ్మణుడు నివసించేవాడు. ఆయన భగవంతుని పట్ల అపారమైన భక్తితో జీవించేవాడు. అయినప్పటికీ, తన పేదరికం కారణంగా, శ్రీకృష్ణునికి విలువైన కానుకలేమీ సమర్పించలేకపోతున్నాననే బాధలో ఉండేవాడు.

ఒక రోజు, ఆయన ఒక చెట్టు క్రింద కూర్చొని లోతైన ఆలోచనలో మునిగిపోయాడు."అయ్యో! శ్రీకృష్ణునికి సమర్పించదగిన విలువైన కానుకను ఇవ్వగలిగితే ఎంత ఆనందంగా ఉండేది!" అంటూ తనలోనే నిట్టూర్చుకున్నాడు.ఆ సమయంలో, ఓ వ్యాపారి అక్కడికి వచ్చింది.

బ్రాహ్మణుని ముఖంలో కదలికను గమనించి "ఓ బ్రాహ్మణ మహాశయా! ఇవి బంగారు మామిడిపండ్లు. ఇవి చాలా విలువైనవి. ఇవి మీకు ఇచ్చిన దానంగా స్వీకరించండి. మీరు శ్రీకృష్ణుని ఆరాధనలో వీటిని ఉపయోగించగలరు" అని చెప్పి బంగారు మామిడిపండ్ల సంచిని ఆయన చేతికి అందించాడు.బ్రాహ్మణుడు ఆనందంతో ఉప్పొంగిపోయాడు.

ఆ బంగారు మామిడిపండ్లను శ్రీకృష్ణునికి సమర్పించాలని సంకల్పించుకొని, వెంటనే వృందావన ఆలయానికి



బయలుదేరాడు.ఆలయానికి చేరి, భక్తిపూర్వకంగా శ్రీకృష్ణుని పాదముల వద్ద ఆ బంగారు మామిడిపండ్లను ఉంచాడు.

ఆ సమయంలో ఓ అద్భుతం చోటుచేసుకుంది!శ్రీకృష్ణుని విగ్రహం ప్రాణస్వరూపంగా మారి, చిరునవ్వుతో ఒక మామిడిపండును తన చేతిలో తీసుకొని పరమానందంతో భుజించాడు.బ్రాహ్మణుడు ఆశ్చర్యచకితుడై ఉన్న సమయంలో, ఆలయ ద్వారం వద్ద ఓ బిచ్చగాడు ప్రత్యక్షమయ్యాడు.

ఆ బిచ్చగాడు దుర్బలంగా, కడుపు లో ఆకలితో బలహీనంగా ఉన్నాడు. “స్వామీ! చాలా రోజులుగా ఆకలితో అలమటిస్తున్నాను. దయచేసి నాకు కొంత ఆహారం దయచేయండి” అని ప్రార్థించాడు.

బ్రాహ్మణుని మనస్సు కదిలింది. కానీ, కొంత సంకోచపడ్డాడు.“ఇవి శ్రీకృష్ణునికే సమర్పించిన ప్రత్యేకమైన పండ్లు. వీటిని పుణ్యప్రసాదంగా ఎలా వేరొకరికి ఇచ్చేది?” అని ఆలోచించాడు.

అప్పుడే శ్రీకృష్ణుని ఉపదేశం గుండెకు తట్టింది— “అనురాగం, దయ, సేవ ఇవే భక్తి యొక్క అసలు మూర్తిరూపాలు”.వెంటనే తన పసిడి మామిడిపండ్లలో ఒకదాన్ని తీసుకొని ఆ బిచ్చగాడికి ప్రేమతో అందించాడు.

ఆతడు కన్నీళ్లతో ఆ మామిడిపండును భుజించి, బ్రాహ్మణుడిని ఆశీర్వదించాడు.ఆయన వెళ్లిపోయిన వెంటనే, శ్రీకృష్ణుడు మరలా విగ్రహరూపం నుండి ప్రత్యక్షమై చిరునవ్వుతో ఇలా పలికాడు:“ఓ బ్రాహ్మణుడా! నీవు చేసిన ఈ కృపాదాక్షిణ్యం నీ అద్భుతమైన సేవాభావానికి సాక్ష్యంగా నిలుస్తుంది.

నీవు నాపై విశ్వాసంతో సమర్పించిన మామిడిపండ్లకంటే, నీవు ఆ ఆకలితో ఉన్న వాడిని తృప్తిపర్చిన పండే నాకు మిక్కిలి ప్రీతికరం!”ఈ అనుభవంతో బ్రాహ్మణునికి నిజమైన భక్తి ఎక్కడ ఉందో అర్థమైంది.ఆ రోజు నుండి, అతడు ఆపద్ధర్ములకు సేవ చేయడం ద్వారా భగవంతుని ఆరాధన చేయాలని నిర్ణయించుకున్నాడు.

ప్రతి ప్రాణిలో శ్రీకృష్ణుని దర్శిస్తూ, ఆత్మార్పణమైన సేవా మార్గాన్ని అనుసరించసాగాడు.కథ యొక్క నీతిభక్తి అంటే అత్యంత విలువైన కానుకలు సమర్పించడం మాత్రమే కాదు.భక్తి అంటే– ప్రేమ, దయ, నిరహంకారత, అహింసా దృష్టితో ప్రతి ప్రాణిలో దైవాన్ని దర్శించడం!

**శ్రీ కృష్ణార్పణమస్తు**



# పీఠంలో జరిగే నిత్య పూజా కార్యక్రమాలు

## ఉదయం పూజలు





1. సంధ్యావందనం
2. శ్రీవిద్యా మంత్రజపం
3. రుద్రాభిషేకం
4. సహస్రలింగార్చన
5. శ్రీ చక్ర అర్చన
6. గురుమండల పూజ (హనుమత్, సుబ్రమణ్య పూజలతో సహా)
7. శ్రీరుద్ర హోమం
8. లలితా సహస్రనామ పారాయణ
9. గణపతి, శ్యామ, వారాహి యంత్రపూజలు



## సాయంకాల పూజలు



1. రుద్రాభిషేకం
2. లలితా సహస్రనామ పారాయణ
3. వారాహి హోమం
4. రాజశ్యామల హోమం

<u>ముఖ్య గమనిక :</u> పీఠంలో నిర్వహించు పూజలు మరియు సేవలో పాల్గొను దాతలు/భక్తులు ఈ ఫోన్ నెంబర్ +91 80882 56632, +91 86087 47873 సంప్రదించగలరు.



# శ్రీవిద్య సాధనా తరగతులు మాడ్యూల్స్ వివరాలు

**ఫిబ్రవరి 8th, 9th (తెలుగులో)**

శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2), భారత కాలమానం ప్రకారం సాయంత్రం

4:00 నుండి రాత్రి 8:00 వరకు

**ఫిబ్రవరి 8th, 9th (ఇంగ్లీష్ లో)**

శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 1 & 2), భారత కాలమానం ప్రకారం సాయంత్రం

5:00 నుండి రాత్రి 9:00 వరకు

**ఫిబ్రవరి 21th, 22nd (తెలుగులో)**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 3 & 4), భారత కాలమానం ప్రకారం సాయంత్రం

5:00 నుండి రాత్రి 9:00 వరకు

**ఫిబ్రవరి 22nd, 23rd (ఇంగ్లీష్ లో)**

అడ్వాన్స్ శ్రీవిద్య తరగతులు (మాడ్యూల్ 3 & 4), భారత కాలమానం ప్రకారం సాయంత్రం

5:00 నుండి రాత్రి 9:00 వరకు

**గమనికః** శ్రీ విద్యా తరగతులన్నీ ఆన్ లైన్ మరియు ఆఫ్ లైన్ రెండు పద్ధతులలో జరుగుతాయి.

ఆఫ్ లైన్ తరగతులకు హాజరు కావాలనుకున్నవారు కంచి పీఠమునకు రావలెను.

మరిన్ని వివరాలకు 80882 56632 నంబరు సంప్రదించవలెను.

**ప్రాథమిక శ్రీ విద్య తరగతులలో నమోదు చేసుకోవడానికి క్రింది లింక్‌ని ఉపయోగించండి**

https://srimeru.org/cloud/workshopregistration

# 02 ఫిబ్రవరి 2025 నెలలో వచ్చే పండుగలు

| | | |
|---|---|---|
| ఫిబ్రవరి 3 | - | సరస్వతి పూజ (వసంత పంచమి), సోమవార వ్రతం, స్కంద షష్ఠి |
| ఫిబ్రవరి 4 | - | రథ సప్తమి |
| ఫిబ్రవరి 12 | - | మాఘ పౌర్ణిమ* |
| ఫిబ్రవరి 26 | - | మహాశివరాత్రి |

**జనవరి 30 నుండి ఫిబ్రవరి 7 వరకు**

**మాఘ గుప్త నవరాత్రి (శ్యామల నవరాత్రి)**









పీఠంలో గురుజీ నిర్వహించే నిత్య పూజ













పీఠం భూమిలో కొత్త పనులు ప్రారంభోత్సవం సందర్భంగా గోపూజ, గణపతి తర్పణం











వాంఛా కల్ప గణపతి హోమం



పీఠం భూమిలో కొత్త పనులు ప్రారంభోత్సవం సందర్భంగా
వాంఛా కల్ప గణపతి హోమం













అన్న ప్రసాదం



# ఆణిముత్యాలు

ప్రపంచంతో సంభాషించేటప్పుడు,

మన అంతరాత్మతో మాటలాడుతున్నట్టుగా మాట్లాడాలి.

ఇదే అసలైన నిర్మల సంభాషణ,

ఇది ఎల్లప్పుడూ మృదు స్వభావంతో ప్రేమతో నిండివుంటుంది.

- శ్రీ గురు కరుణామయ

GURUVANI


**SRIVIDYA LEARNING CENTRE**

#27&28 Chairman Rajamanikyam Street, Karthinagar,
Near new railway station, KANCHIPURAM 2, Tamil Nadu - 631502, India.

Ph. +91 8088 25 66 32
+91 8608 74 78 73 | srimeru999@gmail.com | www.srimeru.org